


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 26 ఏప్రిల్ 2023



ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	39.0°	22.4°
సూర్యాపేట	34.5°	24.0°
యాదాద్రిభువనగిరి	38.8°	28.0°

ఆరోగ్య మహిళా కార్యక్రమం మహిళలకు వరం

- డీఎంహెచ్ఓ కోటాచలం

నవతెలంగాణ-నూతనకల్

ఆరోగ్య మహిళా కార్యక్రమం మహిళలకు వరం లాంటిదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం అన్నారు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.రోజువారీగా ఓపీల సంఖ్య పెంచాలని, డెలివరీలపై గర్భిణీ మహిళలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ హాస్పటల్లోనే డెలివరీ అయ్యేవిధంగా ప్రోత్సహించాలని సూచించారు.కంటి వెలుగు పరీక్షలకు ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించి వైద్య పరీక్షలు చేయించి అవసరమైన వారికి మందులు కళ్లద్దాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారిణి ఆశ్రిత, వైద్యసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

భారం..భరించలేం..!

గ్రామ పంచాయతీల నిర్వహణ భారంగా మారడంతో సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. చేసిన పనులకు బిల్లులు రాక, తెచ్చిన చోట అప్పులు చెల్లించ లేకపోతున్నారు. పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వలేక, వీధిలైట్ల బిల్లుల చెల్లించలేక, నీటి సరఫరా పైపులైన్లు మర మ్మతులు చేయించలేక తాము ఈ బాధలు భరించ లేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి 2010 జనాభా లెక్కల ప్రకారం గా నిధులు మంజూరు అవుతున్నాయి. 2010 నుంచి 2023కు గ్రామాల్లో జనాభా చాలా పెరిగింది. నిధు లు మాత్రం 2010 జనాభా లెక్కల ప్రకారంగా విడు దల కావడంతో ఏమూలకు సరిపోవడం లేదు.

నిధులు లేక సర్పంచులు విలవిల అప్పులు చేసి పనులు



నవతెలంగాణ- నల్లగొండ

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 844 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామాభివృద్ధి ఎస్ఎఫ్‌సీ (రాష్ట్ర ప్రభుత్వ నిధులు), 15 ఫైనాన్స్ నిధులు (కేంద్ర ప్రభుత్వం), గ్రామ ప్రజల పన్నులతో పలు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉన్నది. 2019 మార్చిలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఆరునెలలు రెగ్యులర్‌గా ఎస్ఎఫ్‌సీ, 15 ఫైనాన్స్ నిధులు విడుదలయ్యాయి. అనంతరం ఓ నెల 15 ఫైనాన్స్ నిధులు మంజూరు అయితే, మరో మూడు నెలల తర్వాత ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదలవుతున్నాయి. తొమ్మిది నెలలుగా 15 ఫైనాన్స్ నిధులు రాకపోవడంతో పాటు ఆరు నెలల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల నిధులు విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు సక్రమంగా మంజూరు కాకపోవడంతో ప్రజలు కట్టిన పన్నులతోనే పంచాయతీని నెట్టుకొస్తున్నారు.

అప్పులు చేసి పనులు..

జిల్లాలోని 844మంది సర్పంచ్‌లు గత సంవత్సరం మార్చి నెలలో ఖాతాలు తీశారు. ఒక నెల నేరుగా వారి ఖాతాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు జమ చేసిన కేంద్రం తర్వాత తర్వాత నిధులను విడుదల చేయడం లేదని, దీనికి తోడు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వార వచ్చే నిధులు 6 నెలలుగా నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో చేపట్టే పారిశుధ్య నిర్వహణ పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేయాల్సి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదల నిలిపివేయగా ఖాతాల్లో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజ్ చేయడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు.

అదనపు భారంగా ట్రాక్టర్ కిస్తులు...

ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ కచ్చితంగా ఉండా లనే నిబంధన సర్పంచులకు పెనుభారంగా మారింది. ట్రాక్టర్ కిస్తులు, డ్రైవర్ జీతం, మరమ్మతులు అదనపు ఖర్చుగా ఉన్నాయి. కిస్తులు చెల్లించకుంటే ట్రాక్టర్ తీసుకెళ్తారనే భయంతో ఒకటి పారిశుధ్య కార్మికు లకు సక్రమంగా వేతనాలు ఇవ్వలేని పరిస్థితి మరొకటి నెల కొంది. రెగ్యులర్‌గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు మంజూరు చేస్తూ గ్రామాల అభివృద్ధికి సహకరిస్తూ సర్పంచుల ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించాలని పలువురు కోరుతున్నారు.

సిబిల్ స్కోర్‌పై ప్రభావం..

పల్లెల అభివృద్ధి కోసం అప్పు చేసేందుకు సర్పంచ్‌లు వ్యక్తిగత పాన్, ఆధార్‌కార్డులను బ్యాంకులకు అందించారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు నిలిచిపోవడంతో బ్యాంకుల్లో కిస్తులు చెల్లించడంలేదు. దీంతో బ్యాంకుల్లో వ్యక్తిగతంగా డిపాల్టర్ మారి సిబిల్ రిపోర్టుపై ప్రభావం పడటంతో వ్యక్తిగత రుణాలకు దూరమవుతున్నట్లు సర్పంచ్‌లు పేర్కొంటున్నారు. ఒక్కో సర్పంచ్‌కు సుమారు రూ.లక్షల్లో బిల్లులు రావాల్సి ఉండగా.. అప్పులు చేసిన పలువురు సర్పంచ్‌లు వాటిని చెల్లించేందుకు ఆస్తులను అమ్ముకోవాల్సి వస్తోది. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు సర్దుబాటు చేసుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నా.. ఉన్న నిధులు ఫ్రీజింగ్‌లో ఉండటంతో వాడుకోలేకపోతున్నారు. జీపీలకు నిధులు నిలిచిపోవడంతో జిల్లాలోని సర్పంచ్‌లు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఇటీవల పలు మండలాల సర్పంచ్‌లు ఎంపీడీవోలకు వినతిపత్రాలను అందించారు. అలాగే ఇటీవల కలెక్టర్‌కు కలిసి సమస్యలను విన్నవించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీపీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని కోరుతున్నారు.

పనులే భారం..

ప్రతి గ్రామంలోనూ హరితహారం నర్సరీల నిర్వహణ, ఆ మొక్కలను కాపాడటం, గ్రామీణ పార్కులు, చెత్త డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు.. ఇవన్నీ ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ బాధ్యత సర్పంచులకు అప్పగించింది. కానీ, అందుకు తగిన నిధులు సమయానికి ఇవ్వడం లేదు.టార్గెట్లు పూర్తి చేయడం కోసం అప్పులు చేసి పనులు పూర్తి చేయించిన సర్పంచులు ప్రస్తుతం నానా ఇబ్బందులు పడుతున్నారు.

వ్యక్తిగత రుణాలకు దూరమవుతున్నాం..



ఉప్పునూతల వెంకన్న యాదవ్ సర్పంచ్ జి చెన్నారం (నల్లగొండ మండలం)

ట్రాక్టర్, ట్యాంకర్లు కొనుగోలుకు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. బ్యాంకు పంచాయతీలకు ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో బ్యాంకుల్లో ఈఎంఐలు చెల్లించడంలేదు. ఫలితంగా మా ఖాతాలు డిపాల్టర్‌గా మారాల్సి వస్తుంది. సిబిల్ తగ్గడంతో వ్యక్తిగతంగా భవిష్యత్తులో నష్టం కలుగుతుంది.

జీతాలు ఇవ్వలేకపోతున్నాం..



మాదెం శాంతమ్మ సర్పంచ్ ఎరుగండ్లపల్లి (మర్రిగూడ మండలం)

జీపీల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రతినెలా జీతాలు చెల్లించలేకపోతున్నాం. ట్రాక్టర్ ఈఎంఐలు, కరెంట్ బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందిగా మారింది. ఈ నెలాఖరు వరకు ప్రభుత్వాలు నిధులను విడుదల చేయాలి. 3నెలలుగా సిబ్బందికి జీతాలు ఇవ్వడంలేదు.

హక్కుల కోసం నిరంతరం పోరాడిన నేత సునీత్ చోప్రా

- పోరాటాలు చేయడమే ఆయనకు అర్పించే నివాళి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

ఉన్నత వర్గంలో పుట్టి, ఉన్నతమైన చదువులు చదివి అట్టడుగు వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన నేత సునీత్ చోప్రా అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశాల సందర్భంగా సంఘం జాతీయ సహాయ కార్యదర్శి సునీత్ చోప్రా సంతాప సభ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టాన్ని , గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పై భూమి, కూలి పోరాటాలను ఉధృతంగా నిర్వహించడమే సునీత్ చోప్రా కు అర్పించే నిజమైన నివాళి అవుతుందన్నారు. చిన్న వయస్సులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ఆకర్షితుడై ప్రజా ఉద్యమాల్లోకొచ్చిన సునీత్ చోప్రా ఢిల్లీ, కలకత్తా, లండన్ యూనివర్సిటీలలో ఉన్నత విద్యను అభ్యసించారని ఢిల్లీ జేఎన్ యూ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ని నిర్మాణం చేయడంలో కీలకమైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. జలంధర్ లో జరిగిన డివైఎఫ్ఐ మహాసభలో మొదటి ట్రెజరర్ గా ఎన్నికయ్యారని 1986 పాలఘాట్ లో జరిగిన అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రెండో మహాసభ నుండి మొన్న బెంగాల్లో జరిగిన అఖిలభారత్ పదవ మహాసభ వరకు వివిధ బాధ్యతల్లో పనిచేశారని కొనియాడారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలు జరిపిన అనేక భూ పోరాటాలు, కూలి పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని పేర్కొన్నారు.కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా ఇస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ నిధులను గత సంవత్సరం కేటాయించిన లక్ష కోట్ల నుండి 60 వేలకోట్లకు బడ్జెట్ కుదించిందని ఆధార్ కార్డు, జాబ్ కార్డు, బ్యాంక్ ఎకౌంటు, ఆన్లైన్ అనుసంధానం పేరుతో కోట్లాదిమంది పేదల పనిని తగ్గించి వేసిందన్నారు. తక్షణం ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోడు, సాగుదారులకు నాలుగు లక్షల మందికి హక్కు పట్టాలు సిద్ధం చేశామని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి చట్ట ప్రకారం హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు దండంపల్లి సరోజా,కత్తుల లింగ స్వామి, పిల్లుట్ల సైదులు, రవి నాయక్, జిల్లా నాయకులు గండమల్ల రాములు,మన్యం బిక్షం,ఉడుగుండ్ల రాములు, చింతపల్లి లూర్దుమారయ్య,పూలమ్మ,బొంగరాల వెంకటయ్య,రెమిడాల బిక్షం, కందుకూరి రమేశ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ- నల్లగొండ

ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని మే 1వ తేదీ నుండి7 వరకు మే డే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆ సంఘం పట్టణ మేడే సన్నాహక సమావేశం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కుల మతాలకతీతంగా నిర్వహించుకునే ఏకైక పోరాట దినం మేడేను కార్మికులందరూ ఐక్యంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8గంటల పని విధానం కొరకు పరిశ్రమ యజమానులకు కార్మికులకు మధ్య జరిగిన పోరాటంలో అనేక మంది కార్మికులు ప్రాణాలు వదిలారని,వారి రక్తంలో తడిసిన జెండా ఎర్ర జెండా కార్మికుల పక్షాన, వారి హక్కుల పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు సాగిస్తూ నేడు 138వ కార్మిక దినోత్సవం జరుపుకోవడానికి సన్నద్ధమైందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం దేశంలో మేడే విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుందన్నారు విశ్వకర్మ జయంతిని కార్మిక దినోత్సవం గా జరుపుకోవాలని కుటిల ప్రయత్నం చేస్తుందని ఇటువంటి దుర్మార్గమైన చర్యలను కార్మిక వర్గం ముక్త కంఠంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీమ్ మాట్లాడుతూ మేడే వారోత్సవాలలో భాగంగా మే 1న నలగొండ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ, రెండు నుండి ఏడు వరకు వివిధ వార్డులలో సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు ,ఆటపాట మాట కార్యక్రమాలు నిర్వహించి మే 7న మేడే వారోత్సవాల ముగింపు సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘంపట్టణ కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య, హమాలీ భవన నిర్మాణం మున్సిపల్ పవర్ లూమ్ ట్రాన్స్పోర్ట్ వివిధ యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులు సలివొజు సైదాచారి, నకెరకంటి సుందరయ్య, గంజి నాగరాజు, కత్తుల యాదయ్య ,ఆవురేష్ మారయ్య, నిరసనమెట్ల వెంకన్న, దొండ శ్రీశైలం, సాగర్ల మల్లయ్య ,దొమ్మాటి యాదగిరి, బచ్చలకూరి గురువయ్య, పాక లింగయ్య, మన్నె శంకర్, కావేరి నరసింహ, పేర్ల సంజీవ ,పందుల లింగయ్య ,తెలుసూరి లక్ష్మమ్మ, మూడా చంద్రకళ ,ఎస్కే జానీ సావిత్రమ్మ,అంజయ్య,రామచంద్రమ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా అభివృద్ధికి కేంద్రం మోకాలడ్డు

- కోమటిరెడ్డి సోదరులు కోవర్టు రెడ్డిలు
- ప్రజా ప్రతినిధుల ప్లీనరీలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



నవతెలంగాణ -నల్లగొండ

తెలంగాణా అభివృద్ధికి కేంద్రం మోకాలడ్డు వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. భారతదేశం గర్వించే రీతిలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పడం జాతి గర్వించదగ్గ అంశమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నల్లగొండ నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల ప్లీనరీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు ప్లీనరీ ఎదుట పార్టీ జెండా ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి, అమరవీరుల స్థూపానికి పూల మాలలు వేసి ప్లీనరీ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో శ్రీహరి మాట్లాడుతూ వర్తమానానినికి స్ఫూర్తిదాయకంగా నిలిచే రీతిలో 125 అడుగుల బాబాసాహెబ్ అంబెద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు సచివాలయానికి అంబెద్కర్ పేరును పెట్టడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును ప్రకటిస్తారా అని బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. జిల్లాలో బడా నాయకులమని చెప్పుకుంటున్న కోమటిరెడ్డి సోదరులు కోవర్టు రెడ్డిలుగా మారి రాజకీయంగా దిగజారిపోతున్నారని విమర్శించారు. చరిత్రలో నిలిచి పోయే విదంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ లాంటి మానవ అద్భుతమైన ప్రాజెక్ట్ ను ఆవిష్కరించిన ఇంజినీర్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అభినందించారు. బడుగుల సంక్షేమానికి భరోసా అందించడమే కాకుండా వారిని సుసంపన్నం చేసేందుకు చేపట్టిన పథకాలు అద్భుతమైన ఫలితాలు అందిస్తున్నామన్నారు.నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ గెలిచిన నాలుగు సంవత్సరాల కాలం 1200 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించానని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను కంటి రెప్పల కాపాడుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా 9 తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు పంకజ్ యాదవ్, నల్లగొండ, తిప్పర్తి, కనగల్, మండల అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయిత గోని యాదయ్య గౌడ్, కనగల్ జడ్పిటిసి చిట్ల వెంకటేశం, ఎంపీపీ కరీం పాషా, తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంపైన ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి పార్టీ జెండావిష్కరించారు. వార్డుల్లో ఆ పార్టీ అధ్యక్షులు జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు బండమీది మల్లేశం, సుల్తాన్ రాజు, కోరగోని లింగస్వామి, పార్టీ అధ్యక్షులు తొర్పునూరి మల్లేశంగౌడ్, వల్లందాసు సతీశ్‌గౌడ్, పోలోజు శ్రీనివాస్‌చారి, గోశిక నర్సింహా, మల్లేశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగానే డార్విన్ సిద్ధాంతం తొలగింపు

- వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపెల్లి సైదులు

నవతెలంగాణ-సూర్యాపేట

సీబీఎస్ఈ పదవ తరగతి పాఠ్యాంశాల నుండి డార్విన్ సిద్ధాంతం తొలగించడం అంటే శాస్త్ర, సాంకేతిక రంగాల నుండి విద్యార్థులను దూరం చేసి ,మూడ విశ్వాసాలు పెంపొందించేందుకు ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగా డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుండి తొలగించారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు.ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బీజేపీ ప్రభుత్వం శాస్త్రీయ విద్యపై దాడి చేస్తుందని పేర్కొన్నారు.దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జాతీయ ఉద్యమంలో హిందూ, ముస్లిం ఐక్యతను గాంధీ హత్యకు సంబంధించిన పాఠాలను తొలగించడం సబబు కాదన్నారు. దేశంలో విద్య ను మూఢత్వా లోకి నెట్టి విద్య ను కాషాయకరణ చేసే ప్రయత్నంలో భాగంగానే చరిత్రను వక్రీకరించి రద్దు చేస్తుందని ఆయన విమర్శించారు.దేశభక్తితో భారతీయులందరూ శాస్త్ర సాంకేతిక రంగాలను కాపాడుకోవాలని, శాస్త్రీయ విద్య కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రాస్తారోకో



నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలపరిధిలోని ముక్కుడిదేవులపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ముక్కుడుదేవులపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి ముద్దైందన్నారుు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేంతవరకు రాస్తారోకోను విరమించమంటూ రెండు గంటలపాటు రాస్తారోకో చేయడంతో భారీగా ట్రాఫిక్ అంతరాయం కలిగింది. రెండు కిలోమీటర్ల వరకు వాహనాలు బారులు తీరాయి.తహసీల్దార్ పుష్ప, ఎస్సై యాదవేందర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌కె.ఫయాజ్, పెద్దింటినవీన్, ఇరుగులచ్చయ్య, మధుకర్, ముల్లపాక అంజయ్య కృష్ణయ్య దాసరిమధుకర్, భయ్యారవి, రాఘవేంద్రరెడ్డి, సురేష్, భయ్యా లింగయ్య, గంగయ్య, గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.

పాత జాతీయ రహదారి విస్తరణకు మోక్షం

- హైకోర్టులో కేసు కొట్టివేత
- ఫలించిన మంత్రి జగదీశ్‌రెడ్డి కృషి
- షురూ కానున్న సుందరికరణ పనులు
- తీరనున్న దశాబ్దాల ట్రాఫిక్ సమస్య

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని పాత జాతీయ రహదారి పై ఉన్న స్టేను మంగళవారం హైకోర్టు కేసు కొట్టివేయడంతో రహదారి విస్తరణకు లైన్ క్లియర్ అయింది. కొన్ని దశాబ్దాలుగా ప్రజలు ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్న విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు గా గెలుస్తున్నారే తప్ప...ఈ రహదారిపై ఉన్న ట్రాఫిక్ సమస్యను మాత్రం పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఎమ్మెల్యే గా గెలిచిన జగదీష్ రెడ్డి పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగి%శీ%చేందుకు నడుం బిగించారు. దశాబ్దాల సమస్య ను పరిష్కరించేందుకు ప్రణాళిక రచించి రహదారి విస్తరణ చేపట్టిన విషయం తెలిసిందే.అందుకు అనుగుణంగా గత జులై 28 వ తేదీ 2019 వ సంవత్సరంలో పాత జాతీయ రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే రోడ్డు సుందరీకరణ కోసం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి 25 కోట్లు ప్రకటించి వెనువెంటనే పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగానే స్థానిక కోర్టు నుండి పూల సెంటర్ మీదుగా ఈశ్వర్ థియేటర్ వరకు రోడ్లు, డ్రైనేజీ, డివైడర్స్, ఫుట్ పాత్, విద్యుదీకరణ సెంట్రల్ లైటింగ్, పార్కింగ్,గ్రీనరి తదితర నిర్మాణాల కోసం నిధుల మంజూరులో మొదటి విడతగా 9.40 కోట్లతో ఈ పనులను ప్రారంభించారు. కాగా కొంతమంది ఆనాడు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో కొందరు కోర్టు కు వెళ్లడంతో అభివృద్ధి పనులు నిలిచి పోయిన విషయం తెలిసిందే.దీంతో ఎలాంటి పనులు చేపట్టవద్దని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో మున్సిపల్ అధికారులు మాత్రం హైకోర్టులో స్టే ఉన్న ప్రాంతాలను మినహాయించి మిగతా చోట్ల రోడ్లు, డ్రైనేజీ, డివైడర్ నిర్మిస్తూ పనులను చేస్తు వచ్చారు. మూడు సంవత్సరాలు నుండి కోర్టు వ్యవహారాలతో పనులు నిలిచి పోయాయి. హైకోర్టు లో ఇరువర్గాల మధ్య కొన్ని నెలలుగా వాదోప వాదాలు నడిచాయి.కాగా చివరిగా హైకోర్టు మంగళవారం స్టే ను కొట్టివేయడంతో సూర్యాపేట పట్టణంలో ఇక సుందరికరణ పనులు ముమ్మరంగా జరగనున్నాయి.ఈ నేపథ్యంలో మొదటి నుండి కూడా అభివృద్దే లక్ష్యం గా పట్టువదలని విక్రమార్కుడి గా మంత్రి జగదీష్ రెడ్డి ఈ పాత జాతీయ రహదారిపై సుందరికరణ చేపట్టి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని చేసిన భగీరథ కృషి ఫలించింది. మంత్రి నిరంతర కృషి... అభివృద్ధి అనే విజన్ తో ముందుకు వెళుతున్న క్రమంలో హైకోర్టు పాత జాతీయ రహదారిపై విస్తరణకు క్లియరెన్స్ ఇవ్వడంతో పట్టణ ప్రజలతో పాటు సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కి రుణపడి ఉంటామని అభివృద్ధి కోసం అండగా ఉంటామని ప్రజలు మంత్రి కి అభినందనలు తెలియజేస్తున్నారు.

పంటనష్టాన్ని పరిశీలించిన అదనపుకలెక్టర్

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

అకాలవర్షాలతో పంట నష్టపోయిన రైతులను గుర్తించి వెంటనే నివేదిక అందజేయాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో అకాల వర్షానికి పంట నష్టపోయిన ప్రాంతాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వడగండ్ల వర్షాలతో రైతులు నష్టపోయిన పంట వివరాలను మండలస్థాయి అధికారులు నివేదికలను జిల్లా కేంద్రానికి అందజేయాలని తెలిపారు. పంట నష్టపోయిన కౌలు రైతుల పేర్లు కూడా అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్ప, ఏవో దివ్య, ఆర్ఐ అంజయ్య, ఏఈఓ శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

మసీద్ అభివృద్ధి పనులకు 51,000 అందజేత

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో మసీద్ అభివృద్ధి పనులకు గ్రామానికి చెందిన గంగరాజుల రామకృష్ణ మంగళవారం 51,000 రూపాయలు నగదు మజీద్ కమిటీ సభ్యులకు అందజేశారు .ఈ సందర్భంగా ముస్లిం సోదరుల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియ చేశారు .ఈ కార్యక్రమంలో మొహమ్మద్ గౌస్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు తనిఖీ చేశారు. కొనుగోలు వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు.



ఘనంగా 22వ బీఆర్ఎస్ ఆవిర్భావ జెండా పండుగ

నవతెలంగాణ-నల్గొండ రూరల్

బీఆర్ఎస్ ఆవిర్భావ జెండా పండుగ సందర్భంగా మంగళవారం క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఆపార్టీ రాష్ట్ర నాయకులు ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఏర్పడ్డ తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే తెచ్చారన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వార్డులు పండుగ వాతావరణం నెలకొల్పడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ధాన్యం దిగుమతిని వేగవంతం చేయాలి

●రైస్ మిల్లర్లను ఆదేశించిన డీఎస్ఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ధాన్యం దిగుమతిని వేగవంతం చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని మిర్యాలగూడ రైస్ ఇండస్ట్రీ మండలంలోని తుంగపాడు గౌరు నారాయణ రైస్ మిల్లులను ఆయన సందర్శించి ధాన్యం దిగుమతిపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైస్ మిల్లు తప్పనిసరిగా 10 లారీలకు తగ్గకుండా ప్రతిరోజు ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు.కెపాసిటీని బట్టి రైస్ మిల్లులు ధాన్యం దిగుమతిని పెంచాలని కోరారు. త్వరతగతిన ప్రొక్యూర్మెంట్ పూర్తి చేయాలని ఆదేశించారు ఇప్పుడు వరకు 1.2 లక్షల మెటిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామని తెలిపారు.ధాన్యం దిగుమతిలో అలసత్యం వహించవద్దన్నారు.ఆయన వెంట సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, రైస్ మిల్లర్ రంగా రంజిత్, ఆర్ఐ సురేందర్‌సింగ్ తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రుణమాఫీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మంగళవారం గడగుండుతండా, జటావాత్‌తండా, దీరావత్‌తండా, కొత్తసామ్యతండా, జప్తివీరప్ప గూడెం, కొత్తూరు గుండా టీక్యాతండాలో కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు నగదు,రూ.500 గ్యాస్ సిలిండర్, వృద్ధ దంపతులు ఇద్దరికీ పెన్షన్, నిరుద్యోగ భృతి, చదువుకున్న యువతీ యువకులు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు.పార్టీ నుండి పదవులు పొంది, డబ్బులు వెనక వేసుకున్న నాయకులు మాత్రమే పార్టీ ఫిరాయించారని ఎద్దేవా చేశారు.కానీ కార్యకర్తలు మాత్రం పార్టీ కోసం నిలబడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, ఎంపీటీసీ రత్నకుమారి చలపతిరావు, మాజీ ఎంపీపీ షేక్ జింద, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, పాండునాయక్, వెంకట్రామ్, కౌసల్య, నారాయణరెడ్డి, దేవిసింగ్‌నాయక్, పత్యానాయక్, హరిచంద్‌నాయక్, సిద్ధునాయక్, నాగునాయక్, చందునాయక్, నాగరాజునాయక్, బాల, కొండనాయక్,వెంకట్‌రామ్, తులరాంసింగ్, హుస్సేన్,వెంకట్రాములు, రాజు, లతీఫ్, రాములు నాయక్,శ్రీనునాయక్, బాలునాయక్ పాల్గొన్నారు.



నిడమనూరులో...

సమాజాన్ని విజ్ఞానం వైపు మళ్లించాలి

●కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను

నవతెలంగాణ-నిడమనూరు

సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న అంతరాలు, దోపిడీదారుల కుట్రలకు సబ్బండ కులాలు బలవుతున్నాయని, మూఢనమ్మకాలు అజ్ఞానం వైపు ప్రజలను తీసుకెళ్తున్నారని విజ్ఞానం వైపు మళ్ళించడమే జనజాతర ఉద్దేశమని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,ఎంపీపీ బొల్లం జయమ్మ, దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో దళిత సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే,అంబేడ్కర్ జనజాతర కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.ఈ దేశం అభివృద్ధి జరగాలన్న సమ సమాజం నిర్మాణం జరగాలన్న చదివే ప్రాధాన్యమని ,చదువులోని శాస్త్ర సాంకేతిక విజ్ఞానే ప్రధానం తప్ప మూఢనమ్మకాలు, జ్యోతిష్యాలు కావన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బొల్లం రవి, నల్లబోతు వెంకటేశ్వర్లు, మేరెడ్డి వెంకటరమణ, లకుమల్ల మధుదాసు,కందుల వెంకటేశ్వర్లు,సామ వెంకటరాములు, మాతంగి ఇద్దయ్య, అల్లంపల్లి నరేష్,ఆదిమల్ల భాస్కర్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: ఈనెల 28వ తేదీన జరిగే పూలే, అంబేడ్కర్ జాతరకు నాంపల్లి మండలం నుండి వేలాదిమంది తరలి రావాలని ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ పిలుపునిచ్చారు.నాంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో జనజాతర కరపత్రాలు సామాజిక ప్రజా, కుల సంఘాలతో కలిపి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీసభ్యురాలు గంటెలకలమ్మ, పూలే, అంబేద్కర్ నియోజకవర్గ చైర్మెన్ మలిగె యాదయ్య, అధ్యక్షుడు నారపాక ఆంజనేయులు, బీసీసంఘం నియోజకవర్గ నాయకులు పూల వెంకటయ్య గంజి సంజీవ, మైనార్టీ సంఘం మండల నాయకులు ఎండి సలీం, అమరవీరుల ఆశయ సాధనసమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, దళితసంఘం నాయకులు ఊరుపక్క వెంకటయ్య, కప్పెర వెంకటయ్య ఏదుళ్ళ సునీత, కోరె లలిత, శేఖర్రెడ్డి, పేపర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో పాల్గొనని విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆర్టిజన్ యూనియన్ హెచ్ 82 ఏప్రిల్ 25 నుండి సమ్మెలో పాల్గొంటామని మేనేజ్మెంట్‌కు వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసినదే. మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ అయితగోని.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 11 మండలాలు, 9 సెక్షన్లు అనగా మిర్యాలగూడ టౌన్‌వన్, టౌన్‌టూ, రూరల్, వేములపల్లి, మాడుగులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, నిడమనూర్, హాలియా, పెద్దవూర, తిరుమలగిరి, నాగార్జునసాగర్, మండలాలకు సంబంధించిన విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు సమ్మెలో పాల్గొనకుండా పూర్తిస్థాయిలో విధులకు హాజరయ్యారన్నారు.ఆర్టిజన్ కార్మికులు ఎవరి సెక్షన్లో వారు డ్యూటీలలో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడీఈలు వేణుగోపాల్, రవీందర్‌రెడ్డి, ఏఈలు మిర్యాలగూడ రూరల్, కిషన్‌లాల్, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

వాస్తవాన్ని ముందే వెల్లడించిన.. రీసర్వే చేయండి

●వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ జెడీలను ఆదేశించిన సీఎస్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గత నెల 17వ తేదీ నుండి 21వ తేదీ మధ్య కురిసిన వడగళ్ల వర్షానికి జిల్లాలోని అనేక మండలాలలో వరి, పత్తి, పండ్ల తోటలు, కూరగాయల పంటలకు తీవ్రంగా నష్టం జరిగింది. వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి నివేదించాల్సి ఉన్నప్పటికీ ఎక్కడ కూడా క్షేత్రస్థాయిలో పర్యటన చేసి పంట నష్టాన్ని అంచనా వేసిన దాఖలాలు లేవు.దీంతో వందల సంఖ్యలో పంటలను కోల్పోయి రైతులు నష్టపోయిన విషయాన్ని నవతెలంగాణ పరిహారానికి ని 'బంధనాలు' కథనాన్ని సోమవారం ప్రచురించి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళింది. కాగా సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పంట నష్ట వివరాలను రి సర్వే చేయాలని, పంట నష్టపోయిన అర్హులైన రైతులు, కౌలు రైతులను గుర్తించాలని టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు కొంతైనా న్యాయం జరిగే అవకాశం ఉంది.

20వేల నష్టపరిహారాన్ని చెల్లించాలి...

బండా శ్రీశైలం - (రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు)

జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షానికి వేల ఎకరాలలో పంట నష్టం జరిగితే కేవలం వందల ఎకరాలలో మాత్రమే పంట నష్టం జరిగినట్టు అధికారులు తప్పుడు నివేదికను అందించారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి అర్హులైన రైతులు, కవులు రైతులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. వడగండ్ల వానకు తీరంగ నష్టపోయిన రైతులకు ప్రభుత్వ%శీ% ప్రకటించిన పదివేల రూపాయల నష్టపరిహారం ఏ మాత్రం సరిపోదని నష్టపోయిన ప్రతి రైతు, కౌలు రైతుకు 20వేల రూపాయల నష్టపరహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, విత్తనాల, ఎరువుల ధరలను పెంచుకునేందుకు అనుమతిని ఇస్తూ రైతులకు మాత్రం సరైన మద్దతు ధర, నష్టపరహారాన్ని ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.పెరిగిన ధరల కనుగుణంగా, తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి 20వేల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

● ఆల్ హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి

నవ తెలంగాణ -నకిరేకల్

ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు భవన నిర్మాణం తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో ఈనెల 29న సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఈనెల 29న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున కదిలి రావాలన్నారు. హమాలీలకు 50 కేజీలకు మించిన బరువులను నిషేధించాలని, పనిగంటలు, పని భద్రత, గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రమాద బీమా, ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఐ ఎల్ ఓ తీర్మానం చేసినప్పటికీ ఎక్కువ బరువులు మోయించి కార్మికులను అనారోగ్యానికి గురి చేస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. అంబానీ, అదాని కార్పొరేట్లకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా చేపడుతున్న ఆందోళనలకు కార్మికులు కదలిరావాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, ప్రతినిధులు తాడ్వాయి రాములు, బొల్లెపల్లి కృష్ణ, సూరారపు వీరయ్య, మల్సూరు, మామిడి శ్రీను, మేరెడ్డి లింగయ్య, బాతక సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

వీఓఏఉద్యోగుల సమ్మెను ఉధృతం చేస్తాం

3 న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

ఐకెపి వి వో ఎ ల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి హెచ్చరించారు మంగళవారం నకిరేకల్ పట్టణంలో కొనసాగుతున్న వివోఏల నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివో ఏల ఉద్యోగుల వేతనాలు పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మే మూడవ తేదీన కలెక్టరేట్ల ముందు జరిగే మహా ధర్నా, వంటావార్పును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమ్మెలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక వెంకటేశ్వర్లు, తాడువాయి రాములు, వివో ఏ మండల గౌరవ అధ్యక్షుడు గొర్ల యాదగిరి, మండల అధ్యక్షురాలు జెల్ల ఇందిర, ప్రతినిధులు ఎం నిర్మల, అరుణ, రాములమ్మ, రేణుక, బాలకృష్ణ, శ్రీలత, సంధ్య పాల్గొన్నారు.

ముస్లిముల రిజర్వేషన్లు తొలగిస్తామనడం రాజ్యాంగ విరుద్ధం

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశం మొత్తం అమలు కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రతినిధుల సభలో వారు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న చట్ట వ్యతిరేకమైన చర్యలకు చరమగీతం పాడాలని కేసీఆర్ దేశ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారన్నారు.కేంద్రహోం మంత్రి హోదాలో ఉండి అమిత్‌షా మొన్న చేవెళ్ల సభలో ముస్లిముల రిజర్వేషన్లు తొలగిస్తామనడం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. ముస్లిములు దేశపౌరులు కారా అని ప్రశ్నించారు.వారిని అభివృద్ధి చేసుకునే బాధ్యత కేంద్రానికి లేదా అని ప్రశ్నించారు.ు దేవరకొండ ఎమ్మెల్యే పనితీరు అద్భుతంగా ఉందని మళ్లీ రవీంద్రకుమార్ విజయం సాధించడం పక్కా అన్నారు.కాంగ్రెస్, బీజేపీ నాయకులకు రాష్ట్ర అభివృపై యావ లేదన్నారు.కేవలం అధికారంలోకి రావాలి ,దోచుకొని తినాలి అనేది వాళ్ల కుట్ర అన్నారు.బీజేపీ జైశ్రీరామ్ పేరుతో ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు.ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ,ఎంపీపీలు మాధవరం సునీతజనార్దన్‌రావు,వంగల ప్రతాప్‌రెడ్డి,నల్లగసు జాన్‌యాదవ్,జెడ్పీటీసీలు మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, కంకణాల ప్రవీణావెంకట్ రెడ్డి,కేతవత్ బాలు నాయక్,పసునూరి సరస్వతమ్మ,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పున్న వెంకటేశ్వర్లు,మండలాల అధ్యక్షులుటీవీఎన్.రెడ్డి, రమావత్ దాస్రు,లోకసాని తిరపతయ్య, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,ముత్యాల సర్వయ్య,వెలుగురి వల్లపు రెడ్డి,రాజినేని వెంకటేశ్వర్ రావు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,హన్మంత్ వెంకటేష్‌గౌడ్, గాజుల



ఆంజనేయులు,రైతుబంధు అధ్యక్షులుమండల కేసాని లింగారెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు,సిరందాసు కృష్ణయ్య,బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,పీఏసీఎస్ చైర్మెన్లు పల్లా ప్రవీణ్,ముక్కమల్ల బాలయ్య, తూంనాగార్జున్‌రెడ్డి,మాధవరం శ్రీనివాస్‌రావు,వైస్ఎంపీపీలు చింతపల్లి సుభాష్,వైస్‌చైర్మెన్ రెహత్‌అలీ, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్,మేకల శ్రీనివాస్ యాదవ్,నేనావత్ రాంబాబు నాయక్,పసునూరి యుగేందర్‌రెడ్డి,కుంభం శ్రీనివాస్‌గౌడ్,దొందేటి మల్లా రెడ్డి,మునగాల అంజి,ఏర్పుల గోవింద్ యాదవ్,వాడిత్య దేవేందర్,రేటినేని ముత్యపురావు,బొడ్డుపల్లికృష్ణ,బొడ్డు గోపాల్‌గౌడ్, మాసభాస్కర్, గోరేటిపుల్లమ్మ,రాఘవాచారి, కేతావత్ లక్ష్మణ్ నాయక్,రమావత్ మోహన్‌కృష్ణ, కేతావత్ రవీందర్,నల్లపెద్దయ్య,మునికుంట్ల వెంకట్‌రెడ్డి,విరమోని అంజి గౌడ్,రాములు గౌడ్,తస్కిన్ సుల్తానా పాల్గొన్నారు.

జియో 5జి సేవలను ప్రారంభించిన సీఐ శివరామిరెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో గల కనకదుర్గ సెంటర్ వద్ద మంగళవారం జియో 5జి సేవలను నార్కట్‌పల్లి సీఐ కే.శివరామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెసిఎం శ్రావణ్ శెట్టి, జె పి ఎల్ వహీద్ బేగ్, ఎంఎస్ఎల్ రమేష్, జేపీఎం కృష్ణ ,రూపవతి డిస్ట్రిబ్యూటర్ రవి కిరణ్ స్థానిక మొబైల్ అసోసియేషన్ అధ్యక్షులు మూడ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.



ప్రాజెక్టుల కోసం ఇంకేన్నాళ్లు వేచి చూడాలి

నవతెలంగాణ-మర్రిగూడ

కరువు కాటకాలతో అల్లాడుతూ, ఫ్లోరైడ్ రక్కసి కోరల్లో చిక్కుకున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలు ప్రాజెక్టల కోసం ఇంకెన్నాళ్ళు వేచిచూడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పాలకులను ప్రశ్నించారు.మునుగోడు సమగ్రాభివృద్ధికై ఆ పార్టీ ఆధ్వర్యంలో సాగుతున్న పాదయాత్ర మంగళవారం తమ్మడపల్లి, తిరుగండ్లపల్లి, ఎరగండ్లపల్లి, కొండూరు, మర్రిగూడ మండలం కేంద్రానికి చేరుకున్న సందర్భంగా మాట్లాడారు.మునుగోడు ప్రాంత ప్రజలు, తరాలుగా ఫ్లోరైడ్ పీడితులుగా బతుకుతున్నారని,ఫ్లోరైడ్ నుండి శాశ్వత విముక్తి పొందాలంటే, ప్రాజెక్టుల ద్వారా సాగు నీరు అందించాలన్నారు.మర్రిగూడ మండలంలోని చర్లగూడెం ప్రాజెక్టు పనులు,గత ఎనిమిది సంవత్సరాలుగా నత్తనడకన సాగుతున్నాయని, పదిరోజుల నుండి పనులు పూర్తిగా ఆగిపోయాయని సత్యం విమర్శించారు.ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు ఆర్. అంజాచారి, కె. శ్రీనివాస్, బి.గాలయ్య, గురిజ రామచంద్రం, బొలుగూరి నర్సింహా, తీర్పాటి వెంకటేశం, జగన్, ఈదుల భిక్షం రెడ్డి, కళ్ళెం యాదగిరి రెడ్డి, బూడిద సురేష్, ఆకుల రఘుమయ్య, ఎరుకల నిరంజన్ గౌడ్, గిరి, కొమురయ్య , ఏర్పుల సంజీవ, కప్పుల నర్సింహా, జక్కల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.





రైతుల పట్ల అలసత్వం వహించొద్దు

నవతెలంగాణ-చింతపల్లి

రైతుల పట్ల అలసత్వం వహించరాదని జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు హెచ్చరించారు.మంగళవారం చింతపల్లి మండలకేంద్రంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు, రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదన్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చూసేందుకు పీఏసీఎస్ ద్వారా ఐకేపీసెంటర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది కాగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను అధికారులు కొనుగోలు విషయంలో తేమ,తాలు అని ఇబ్బందులు పెడుతున్నారని రైతులు సోమవారం నాగార్జునసాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి సమస్యలను గురించి తెలుసుకున్నారు. రైతులు ధాన్యంలో తాళ్లు లేకుండా చూడాలని కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తరకుండా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు.జాయింట్ కలెక్టర్ నుండి అధికారులకు లారీలు వచ్చేవరకు బస్తాల్లో నింపకుండా ఉంటున్నారని, ముందు సుమారు 2000 నుండి 3000 బస్తాల వరకు కాంటా వేయించుకొని రెడీగా పెట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతిరోజు తహసీల్దార్ వరి ధాన్యం కొనుగోలుపై నిఘా ఉంచాలని సూచించారు. తహసీల్దార్‌పై, ఏఈఓలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, తహసీల్దార్ విశాలాక్షి, ఏవో రామలింగేశ్వరరావు, ప్రజలు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిరసన దీక్షను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 28న నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించే నిరసన దీక్షను జయప్రదం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నిరసన దీక్షకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గం నుండి యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. రేవంత్ రెడ్డిని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రతినిధి సుంకర బోయిన నరసింహ, సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కరుణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, ఆవుల వేణు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండండి

హైదరాబాద్ వాతావరణ కేంద్రం అందించిన సమాచారం మేరకు రాబోయే ఐదు రోజుల్లో నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి కొండేటి మల్లయ్య తెలిపారు. రైతు సోదరులు అప్రమత్తంగా ఉండి వరి కోతలను వాయిదా వేసుకోవాలని, వరి కోతలు అయిన రైతులు ధాన్యాన్ని తగిన జాగ్రత్తలతో నిలువ ఉంచుకోవాలని సూచించారు.



రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలుచేయాలి

నవతెలంగాణ-పెద్దవూర

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు.మంగళవారం మండలంలోని నాయినవానికుంట స్టేజీవద్ద వ్యవసాయ సహకార సంఘం పులిచర్ల ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోళ్లను పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి సందీప్‌రెడ్డితో మాట్లాడి ఏఈ ఓలను కొనుగోలు కేంద్రాల లో అందుబాటులో ఉండి తేమ శాతం రికార్డ్ చేయాలని సూచించారు.హమాలీలు పెంచి లిఫ్టింగ్, లారీలు ఏర్పాటు చేసి కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేయాలన్నారు.ఏఈ.ఓలు తేమ శాతం సర్టిఫికెట్‌లో రికార్డ్ చేసి సంతకం పెట్టాలని సూచించారు.సెంటర్ ఇన్‌చార్జిలు కొనుగోలు చేసేప్పుడు రైతు వద్ద ఆధార్‌కార్డ్,బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం,పట్టాదార్ పాస్ పుస్తకంజిరాక్స్ కాపీలు తీసుకోవాలని సూచించారు.లేకుంటే ట్యాబ్ ఎంట్రీ, చెల్లింపులు ఇబ్బంది ఏర్పడి జాప్యం జరుగుతుందన్నారు.రైతులు కోత తర్వాత ఆరబెట్టి తాలు,మట్టి లేని నాణ్యమైన ధాన్యం,17 శాతం తేమ మించకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.సంబంధిత జిల్లా అధికారులు సూపర్వైజర్ అధికారులు ప్రతి రోజు కొనుగోళ్ల పర్యవేక్షణ చేయాలన్నారు.ఆయన వెంట తహసీల్దార్ సైదులుగౌడ్,సీనియర్ అసిస్టెంట్ దందా శ్రీనివాస్‌రెడ్డి,ఏపీఎం విజయ్‌కుమార్,ఏఈఓలు మహేశ్వరి,సితార,రైతులు వున్నారు.

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను చేయండి

నేరేడుచర్ల : ప్రపంచవ్యాప్తంగా కార్మికులు జరుపుకునే మేడేను జయప్రదం చేయాలని రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు కోరారు.మంగళవారం నేరేడుచర్లలోని సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెరగడం లేదన్నారు.ప్రభుత్వ ప్రయివేట్ రంగంలో పనిచేసే కార్మికుల ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు.అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతన జీవో అమలు చేయలేదన్నారు. కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలకన్వీనర్ నీలారామ్మూర్తి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, హమాలీ సంఘం నాయకులు కోదాటిసైదులు, మస్తాన్ ,మేస్త్రీ ఆటోయూనియన్ నాయకులు బొల్లెపల్లి శ్రీను, హుస్సేన్,పఠాన్,జాని, జాని,మిల్లు డ్రైవర్స్ అంజి, శ్రీను, రాంబాబు, శ్రీను, ఎడ్లసైదులు,కుమార్, గుర్రం ఏసు పాల్గొన్నారు.

ఐకమత్యంగా పోరాటం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కార్మికుల ఎదుర్కొంటున్న వారు సమస్యలపై ఐకమత్యంగా పోరాటం చేసి సాధించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం నిర్వహించిన మేడే సన్నాహకసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పోరాడితే పోయేదేమీ లేదన్నారు.కార్మికుల శక్తి వల్లనే ప్రపంచ సంపద సృష్టించబడిందని, కార్మికశక్తి అజయమైందన్నారు.ఈ దేశాభివృద్ధిలో నైనా కార్మికుల పాత్ర కీలకంగా ఉంటు ఒదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరిబాబు, టి.సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, వై.శ్రీనివాస్‌రెడ్డి ,కొత్తపల్లి లక్ష్మయ్య, సత్యానందం,ఎం.జానయ్య, పాపారావు పాల్గొన్నారు.





ప్రతిగింజనూ కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ-అర్వపల్లి

రైతులెవ్వరూ అధైర్యపడొద్దని, ప్రతిగింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని కొమ్మాల గ్రామంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అకాలవర్షంతో జరిగిన పంటనష్టం వివరాలను అధికారులు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదికను అందజేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధరి వెంకటమ్మ వెంకటయ్య,కుక్కడపు సైదులు,కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, జి.శ్రీనివాస్, వీరారెడ్డి, రైతులు విజ్జిరెడ్డి, వెన్నమళ్ళ వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, అవిలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-నాగారం

ప్రజలు తమ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ నగేష్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ధనమ్మ ,స్టాఫ్‌నర్స్ కవిత, ల్యాబ్ టెక్నీషియన్ గుంటకండ్ల ప్రవీణ్‌రెడ్డి, కలమ్మ పాల్గొన్నారు.



వాడవాడన బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య పాటు మండలపరిధిలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు గులాబీజెండాలను మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అమరవీరులస్థూపానికి ఘననివాళులర్పించారు.అనంతరం నియోజకవర్గ స్థాయిలో తుంగతుర్తిలో నిర్వహించిన పార్టీ ప్లీనరీకి గ్రామాల నాయకులు బయల్దేరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,పీఏసీఎస్‌చైర్మెన్ కనకటి వెంకన్న, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ ,ఎంపీటీసీలు పన్నాల రమామల్లారెడ్డి, గార్దుల రజిత లింగరాజు,సుర్యంటి జానమ్మ, సర్పంచులు చూడి లింగారెడ్డి, కొంపల్లి రాంరెడ్డి, గోరుగంటి ఉషా రామ్ కిషన్‌రావు,నాయకులు పన్నాలసైదిరెడ్డి, బిక్కి బుచ్చయ్యగౌడ్, గార్దుల లింగరాజు, పులుసు లింగమల్లయ్య, గాజుల తిరుమలరావు, తాడూరి సైదులు, బద్ధం ప్రశాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం కృషి చేస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు .మంగళవారం స్థానికంగా జరిగిన సీఐటీయూ అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. కార్మికుల సంక్షేమానికి పాలకులు కృషి చేయాలని కోరారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను భారీగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో చింతకాయల పర్వతాలు. ఆకం కోటేశ్వరరావు, ములకలపల్లి శ్రీను, తిరపయ్య, జానకిరాముడు, గోవిందు,సీతయ్య రవి, వీరబాబు, రాధా, వెంకటమ్మ, గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ప్రతిగింజనూ ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన ఆపార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి కొనుగోలుకేంద్రాలను అన్ని గ్రామాలలో తక్షణమే ప్రారంభించాలన్నారు.తడిసిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన వరి పంటకు ఎకరానికి రూ.50వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో సుమారు 15 మండలంలో వడగళ్ల వర్షానికి వరి ధాన్యం పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా అకాలవర్షాల వల్ల నష్టపోయిన వరి, మిర్చి, మామిడి, నిమ్మ దానిమ్మ , కూరగాయల తోటల తదితర పంటలు నష్టపోయారని, వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాలలో కొనుగోళ్ల కేంద్రాలను ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టాల పైన రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే చేసి నష్టపోయిన రైతులకు సర్వేనెంబర్ వారీగా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడక్కడ ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కాంటాలు అయినా ధాన్యాన్ని లిఫ్ట్ చేయకపోవడం మూలంగా రైతాంగం ఐకేపీ కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తీవ్రంగా నష్టపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఐకేపీ కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని కొనుగోళ్లకు చేయడానికి తేమను సాకుగా చూపి కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశం వుందని వాతావరణ శాఖ చెప్తున్నదని కాబట్టి ప్రభుత్వం వెంటనే ఐకేపీ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కాంటా వేసి ధాన్యాన్ని లిఫ్ట్ చేయాలని కోరారు.గత వానాకాలం



సమావేశంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

90లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి, 60లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలను ఎత్తివేశారన్నారు.యాసంగిలో కూడా ఇప్పటి వరకు కొనుగోళ్ల ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చిన ధాన్యానికి వర్షం నుండి రక్షణ కల్పించే పరికరాలు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు,కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, కందాల శంకర్‌రెడ్డి, దేవరంవెంకట్‌రెడ్డి, పులుసు సత్యం, వేల్పుల వెంకన్న, బెల్లంకొండ సత్యనారాయణ, వీరబోయినరవి,చిన్నపంగ నరసయ్య, మేకనబోయిన శేఖర్, దుగ్గి బ్రహ్మం, కందగట్ల అనంతప్రకాష్, మిట్ట గడుపుల ముత్యాలు, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ వర్తమానానికి స్ఫూర్తిదాయకం

- సచివాలయానికి అంబేద్కర్ పేరు చరిత్రాత్మకం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

భారతదేశం గర్వించే రీతిలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పడం జాతి గర్వించదగ్గ అంశమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు.అంతే గాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ మహాశయుడి పేరు పెట్టడం దేశ చరిత్రలోనే చరిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు.మంగళవారం చివ్వెంలలో నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరీ సమావేశాలను ఆయన పార్టీ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రారంభ ఉపన్యాసం చేసిన ఆయన మాట్లాడుతూ వర్తమానానికి స్ఫూర్తిదాయకంగా నిలిచే రీతిలో 125 అడుగుల బాబాసాహెబ్ అంబెద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యడం తో పాటు సచివాలయానికి అంబెద్కర్ పేరును పెట్టడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.దళితుల్లో ఆర్థిక అసమానతలు తొలగించేందుకే దళిత బంధు పథకాన్ని ప్రారంభించారని వెల్లడించారు.గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా రూపొందించడం ద్వారా గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని ఆయన కొనియాడారు.టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందడంతో పాటు యావత్ భారతదేశం ముఖ్యమంత్రి కేసీఆర్ వైపు చూస్తుంటే తట్టుకోలేక కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ముఖ్యమంత్రి కేసీఆర్ పై మోడీ సర్కార్ ముప్పేట దాడి మొదలు పెట్టిందని ఆరోపించారు. యేటా రెండుకోట్ల ఉద్యోగాలు అంటూ నిరుద్యోగ యువతను మోసం చేసిన బీజేపీకి విద్యార్థి యువత గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందాక



కర్నాటక,మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్,ఒరిస్సా రాష్ట్రాల ప్రజలు తమను తెలంగాణలో కలపాలి లేదంటే అక్కడి పథకాలు ఇక్కడ పెట్టాలి అన్న డిమాండ్ నానాటికి పెరిగిందన్నారు.ప్రస్తుతం అదే పరిస్థితి ఏపీలోనూ మొదలైందని మంత్రి చెప్పుకొచ్చారు.

ప్లీనరీ సమావేశంలో గాయపడ్డ కార్యకర్త

ప్లీనరీ సమావేశంలో భోజనాల కోసం ఒక్కసారిగా నెట్టుకోవడంతో సూర్యాపేటకు చెందిన గోపికి కాలుకు గాయమైంది.విషయం తెలుసుకున్న చివ్వేంల వైస్ఎంపీపీ, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు జూలకంటి జీవన్‌రెడ్డి అతన్ని హాస్పిటల్‌కు పంపించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీవైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, అన్నపూర్ణ, వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్,జెడ్పీటీసీ భూక్యాసంజీవనాయక్, పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాదిభిక్షం, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

విజయవంతమైన బీఆర్ఎస్ ప్రతినిధుల ప్లీనరీ



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రతినిధుల ప్లీనరీ సమావేశం విజయవంతమైంది.నియోజకవర్గంలో నలుమూలల నుండి ముఖ్య కార్యకర్తలు ప్రజా ప్రతినిధులుఆహ్వానితులు పెద్దఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం మూడున్నరేండ్లుగా రూ.3500 కోట్లతో వివిధ రకాలైన అభివృద్ధి సంక్షేమపథకాలను చేపట్టామన్నారు.నియోజకవర్గం రూపురేఖలను మార్చామన్నారు.గతంలో ఎన్నడూ జరిగిన అభివృద్ధి తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత జరిగిందన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ కూడా ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటూ దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా గుర్తింపు తీసుకొచ్చే విధంగా కృషి చేశాడన్నారు.అభివృద్ధితోనే ప్రతిపక్షాల నోళ్లు మూతపడేలా చేస్తామన్నారు.రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మెన్ సోమగాని భరత్ ప్రదీప్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు.రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా బీఆర్ఎస్ అభివృద్ధికి దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్, దొంతిరెడ్డి పద్మ ఎం.రాంగోపి, కుంట ఉపేంద్ర, సతీష్ ,అస్మానజీర్, ఎరగాని గురువయ్య ఫణికుమారి, మంగమ్మ, అట్లూరి హరిబాబు, మంజుల పాల్గొన్నారు.



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మండలకేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఇండ్లస్థలాల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తానని తాను ఎన్నికల సమయంలో హామీ మేరకు జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు పంపిణీ చేశామన్నారు.గత ప్రభుత్వాలు కేవలం జర్నలిస్టులకు 70 గజాలు మాత్రమే ఇచ్చారని, తాను సమస్యను రాష్ట్రఐటీ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టులకు 140 గజాల స్థలాన్ని ఇప్పించానన్నారు.ఇండ్లస్థలాలు ఇవ్వడంలో రాష్ట్రంలోనే హుజూర్‌నగర్ రెండోనియోజకవర్గంగా ఉండడం ఆనందదాయకమన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.అనంతరం ఇండ్ల పట్టాలు పొందిన జర్నలిస్టులు శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకారెడ్డి, కమలాకర్, బీఆర్ఎస్ నాయకులు గెల్లి రవి, జర్నలిస్టులు పాల్గొన్నారు.



సమ్మెకు సహకరించాలని ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ నెల 28 నుండి సమ్మెకు వెళ్తున్నామని సమ్మెకు సహకరించాలని మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ పద్మకు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతు మూడేండ్లకే రెగ్యులర్ చేస్తామని తమ ప్రొహిబిషన్ సమయం నాలుగేండ్లు పూర్తయినప్పటికీ రెగ్యులర్ చేయని కారణంగా సమ్మెకు దిగుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమములో ఆ సంఘం ఉపాధ్యక్షురాలు దివ్యభారతి, కార్యదర్శి సతీష్, సభ్యులు సోమయ్య, సంజయ్, శివ, పంచాయతీ కార్యదర్శుల బృందం పాల్గొన్నారు.



ప్రజాక్షేత్రంలో ప్రతిపక్ష పార్టీలను ఎండగట్టాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజాక్షేత్రంలో ప్రతిపక్ష పార్టీలను ఎండగట్టాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, జిల్లాఇన్‌చార్జి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్‌చైర్మెన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరీ సమావేశం నిర్వహించారు. ముందుగా సభాప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు.అమరవీరులకు సంతాపాన్ని తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎవరెన్ని మాట్లాడినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని దీమా వ్యక్తం చేశారు.అందరం కూడగట్టుకొని రాబోయే ఎన్నికలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లి, పెద్ద ఎత్తున జరిగిన అభివృద్ధిపై చైతన్య పర్చాలన్నారు.ప్లీనరీలో చేసే తీర్మానాలపై గ్రామాల్లో చర్చ జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, ఎంపీపీలు,జెడ్పీటీసీలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టణ కౌన్సిలర్లు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సింగిల్‌విండో చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలంతా నాకు బలగం

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాహుబలి, నియోజకవర్గ ప్రజలందరూ నాకు బలగం అని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు.మొదట జెండా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.కెసిఆర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారా,చిన్న రాష్ట్రాలతోనే ప్రజలకు అభివృద్ధి సాధ్యమని తలంచి,2014లో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో టీఆర్ఎస్‌ను స్థాపించి,నేడు బీఆర్ఎస్ పార్టీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ద్వారా ప్రజలందరికీ నీళ్ళు, నిధులు, నియామకాలతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.నియోజకవర్గంలో ముఖ్యంగా ఎమ్మెల్యే 12 తీర్మానాలు ప్రవేశపెట్టి ప్రజా ప్రతినిధుల చేత మాట్లాడిపిస్తూ, కాలేశ్వరం జరాలు నియోజకవర్గానికి రప్పించుటకు జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గ మొత్తం సస్యశ్యామలం అయ్యేలా చేశానన్నారు..తీర్మానాలను ప్రజా ప్రతినిధి చెప్పించి ఆమోదించి లిఖితపూర్వకంగా రాసి, జరిగిన అభివృద్ధిని తెలియపరుస్తూ తీర్మానాల కాపీని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌కు అందజేశారు. తెలంగాణ భవన్‌కు పంపనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు ప్రతిఒక్కరూ గ్రామాల్లో కష్టపడి పని చేస్తూ సంక్షేమపథకాలను వివరించాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, రైతు సమన్వయ సమితి జిల్లాఅధ్యక్షులు రజాక్,తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్,మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,కటకం వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.



దాతల సహాయం మరువలేనిది

నవతెలంగాణ-చిలుకూరు

దాతల సహాయం మరువలేనిదని ఆర్ఎంపీ డాక్టర్ల మండల కమిటీ అధ్యక్షులు తురక ఉపేందర్ అన్నారు.మంగళవారం మండలంలోని కొండాపురం గ్రామంలో 30 ఏండ్లుగా ఆర్ఎంపీ డాక్టర్‌గా పని చేస్తున్న షేక్ మదార్‌సాబ్ హార్ట్ ఎటాక్‌తో మరణించడంతో అతని భార్యకు రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల మండలం ముఖ్య సలహాదారులు ఎస్‌కె.గౌస్‌పాషా, ఆర్ఎంపీల మాజీ మండల అధ్యక్షులు ఎంవీ.రమణ, ఎస్‌కె.రహీం పాల్గొన్నారు.





ఆదర్శప్రాయుడు దేవరపల్లి వీరారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యులు,కేఆర్ఆర్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ దేవరపల్లి వీరారెడ్డి ఆదర్శప్రాయుడని పబ్లిక్‌క్లబ్ అధ్యక్షులు వక్కవంతుల నాగార్జున అన్నారు.మంగళవారం పట్టణంలోని పబ్లిక్‌క్లబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన సంస్మరణ సభ కార్యక్రమానికి పబ్లిక్ క్లబ్ కార్యవర్గం, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఆయన మృతి పబ్లిక్‌క్లబ్‌తో పాటు, విద్యారంగానికి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వల్లూరి రాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతలపాటి శ్రీనివాసరావు,సీహెచ్.లక్ష్మీనారాయణ రెడ్డి, పారా సీతయ్య, తీగల కర్నాకర్, బొల్లు రాంబాబు, కత్రం సీతారాంరెడ్డి, కక్కిరేణి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సర్వారం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో కమీషన్ దందా ?

నవతెలంగాణ-మోతె

రైతులు రెక్కలు బొక్కలు చేసుకుని ధాన్యం పండిస్తే కొనుగోలు కేంద్రంలో దోపిడీకి గురవుతున్నారు.సర్వారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఉర్లుగొండ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కమీషన్ దందా నడుస్తుంది.ఆ కేంద్రంలో ఉన్న బ్యాంకు ఉద్యోగి బస్తాకు రెండు రూపాయల కమీషన్ ఇవ్వాలని రైతులను డిమాండ్ చేసినట్టు సమాచారం.800 బస్తాలు పండించిన రైతు బస్తా ఒక్కంటికి రెండు రూపాయలు చొప్పున 800 బస్తాలకు రూ.1600వసూలు చేసినట్టు తెలిసింది.రైతు పండించిన పంటకు పెట్టుబడులు పెట్టి తలపాకానికి వస్తుంటే ఇంతమందికి ఎలా డబ్బులు ఇవ్వాలని కలగాని లింగయ్య ఆధ్వర్యంలో రైతులు నిలదీశారు.లారీ డ్రైవర్లకు ఇవ్వాలని అనడంతో వారిని పిలిపియ్యమని రైతులు డిమాండ్ చేయగా డ్రైవర్లు వచ్చారు మాకు అంతో ఇంతో ఇస్తేనే లోడును తరలిస్తాం లేకపోతే లేదని రైతుల ముందు అడిగారు. మీకు ఎలాగైనా మీ ఓనరు జీతాలు ఇస్తుంటే మేమేందుకు ఇవ్వాలని నిలదీశారు.రెండు మూడు రోజులు మిల్లుల దగ్గరనే పండుకుంటున్నామని, మీరిచ్చే రెండు రూపాయలకు కావలి కావాలని వారు రైతులను అడిగారు. రైతులు తిరుగుబాటు చేయడంతో డ్రైవర్లు అక్కడి నుండి పరారయ్యారు.తూకంలో కూడా తేడా వస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు.బ్యాంకు సీఈఓకు కేంద్రంలో ఉన్న రైతులు డబ్బులు ఎందుకు ఇవ్వాలని ఫోన్‌లో సంప్రదించగా స్విచ్‌ఆఫ్‌లో ఉందని ఇక్కడి వార్త అధికారికి సమాచారం అందడంతో ఇలా చేశారని రైతులు భావించారు.

మానవ హక్కుల కమిషనర్‌ను కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాధితులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పట్టణకేంద్రంలో నిరుపేదలైన తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని నిరసన తెలుపుతున్న బాధిత మహిళలు నాలుగవ వార్డు కౌన్సిలర్ గుప్త శామంతా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని మానవహక్కుల ప్రధాన కార్యాలయం వద్ద సంబంధిత అధికారులను కలిశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలేరు పోలీస్ ల చేత ఆలేరు పోలీస్ స్టేషన్లో, అనేక అక్రమ కేసులు పెట్టించి ఇబ్బందులు పెడుతున్నారని, స్థానిక ప్రజా ప్రతినిధుల మాట విని ప్రభుత్వ అధికారులు ఇండ్లు ఉన్న వాళ్లకు ఇండ్లు మంజూరు చేశారని, ఒకే ఇంట్లో ఇద్దరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత మహిళలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ- రాజాపేట

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం 259వ రోజు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమిడ్ల నరేందర్ చిన్నగౌరయపల్లి ఉపసర్పంచ్ గంజిపాండు, బోగవెంకటయ్య, చల్లురిచిన్నపోచయ్య, బొద్దులవెంకటేశం, సిసశ్రీపతి ,నల్లనగేష్, బల్లనరహరి, గంగశివ, కటకంప్రశాంత్, బల్లమహేష్ బండరీరాజు శ్యామలభాస్కర్ కలకుంట్లకొమురయ్య రసమల్లశ్రీశైలం గట్టుసుదర్శన్, గోళికిరణ్ కటకంనగేష్, కటకంగణేష్ తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాటాలను తీవ్రతరం చేయండి

- ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్



నవతెలంగాణ- ఆలేరుటౌన్

భూమి, భుక్తి, విముక్తి కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేయాలని ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ గాయల్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏఐకేఎంఎస్ రాష్ట్ర రెండవ మహాసభ పురస్కరించుకొని పట్టణంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నుండి రైతు కూలీ ప్రదర్శన వై ఎస్ ఎన్ గార్డెన్ వరకు నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతు కూలీలు పేదలు సాగించిన వీరోచిత పోరాటాల ఫలితంగా వన్ బై సెవెంటీ పైసా చట్టం వచ్చిందన్నారు. వీటిని అమలు చేయకుండా అనేక లోసుగులతోఅడ్డుకున్నారన్నారు. దేశవ్యాప్తంగా పేదల దగ్గర అతికొద్ది భూమి మాత్రమే ఉన్నదని, భూస్వాములు పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నదని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం, కేవలం పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో అధికారం కోసం అడ్డదారు తొక్కుతుందని విమర్శించారు. శ్రమజీవులను కులం, మతం పేరుతో విభజిస్తున్నాయని , దేశ ప్రజల మౌలిక అవసరాలు తీరాలంటే దున్నేవానికి భూమి దక్కాలని, భూ పోరాటాలు తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేడు మనం సాధించుకుని అనుభవిస్తున్న హక్కులు అనేక త్యాగాలతో సాధించుకున్నవి ఇలాంటి హక్కులను రద్దు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాదని పేర్కొన్నారు. అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి నిర్మల, కుమారస్వామి పాటలతో ఆకట్టుకున్నారు. బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి గౌరీ ఐలయ్య ,బి భాస్కర్, కళ్లెపు అడవియ్య, ఇక్కిరి సహదేవ్, మాట్లాడారు. సభకు జడ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల సోమయ్య, సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ఎం. మోతిలాల్ ,గడ్డం నాగరాజ్ ,మాలోతి సుగుణ, ఎం సిద్దేశ్వర్, ఇక్కిరి శ్రీనివాస్ ,దారా భాస్కర్ ,బొమ్మ కంటి శీను,ఎర్ర మల్లేష్, ఎలగందుల సిద్ధు,తదితరులు పాల్గొన్నారు.

మోటార్లకు మీటర్లు పెట్టలేదని ...

రూణాల్లో రూ.30 వేల కోట్లు కోత విధించిన కేంద్రం

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యేగొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మోటార్లకు మీటర్లు పెట్టలేదని 30 వేల కోట్లు రుణాలు కోత విధించిన కేంద్ర ప్రభుత్వం,సామాన్యుడి బతుకు బండి పై ధరల దాడి చేస్తున్నది అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మండిపడ్డారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో మంగళవారం నిర్వహించిన ఆలేరు నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధిష్టానం ఆదేశానుసారం ముందుగా అన్ని నియోజకవర్గాలలో ప్లీనరీ సమావేశాలు నిర్వహించు కోవడం జరిగిందన్నారు. మొదటి 14 సంవత్సరాలు అందరం కలిసికట్టుగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని. తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా చేయాలని కేసీఆర్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళు తుందన్నారు. ప్రపంచంలో ఎనిమిదో వింత కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. రాబోయే రోజులలో 9వ వింతగా యాదాద్రి దేవస్థానం విలసిల్లుతుందని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా సాధించుకున్న తెలంగాణకు దిశా నిర్దేశం చేసే విధంగా రాష్ట్ర సచివాలయం ముందు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాల ద్వారా పేదవాడికి అండగా, కుల వృత్తులను బలోపేతం చేస్తూ ఆర్థికంగా బలంగా చేకూరేలా చేస్తూ, విదేశాల నుండి పెట్టుబడులు తీసుకొచ్చి 36 లక్షల మందికి ఉపాధి కల్పించారని తెలిపారు. మన నాయకులపై ఐటి, ఈడి దాడుల ద్వారా ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వాలు మార్చే కుట్ర బీజేపీ చేస్తుందన్నారు. బీజేపీ సంఘవిద్రోహ శక్తులను చొప్పించి మతకర్షణలకు కుట్రలు చేస్తున్నారన్నారు. అమిత్ షా కుట్రలకు బీఆర్ఎస్ లొంగదన్నారు. నరేంద్ర మోడీ స్థానాన్ని భర్తీ చేసే వ్యక్తి కేసీఆర్ మాత్రమే అని అమిత్ షా మొన్న జరిగిన సభలో ఒప్పుకొని పోయాడన్నారు. ధరలు పెంచి పేద ప్రజల నుంచి టాక్స్ రూపంలో వసూలు చేసిన ధనాన్ని మోడీ తన బడా దోస్తులకు పంచి పెడుతున్నాడన్నారు. మోడీకి చాయి అమ్మడం తెలుసు ప్రజల ఆస్తులను అమ్మడము తెలుసునని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల ప్రజలు నాయకుల కోరిక మేరకు బీఆర్ఎస్‌గా ఏర్పడిందన్నారు. తెలంగాణ లాంటి అభివృద్ధి కావాలంటే కేసీఆర్ లాంటి నాయకుడు కావాలన్నారు. ని ఇతర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు.దేశంలో కేసీఆర్ లాంటి నాయకుడు అవసరం అని ప్రకాష్ అంబేద్కర్ అన్నారని ఈ సందర్భంగా తెలిపారు. డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెన్షన్ 600, 700 ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2016ల పెన్షన్ ఇస్తుందన్నారు. బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు పాలించే రాష్ట్రాలలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్ వంటి పథకాలు లేవు అన్నారు. రైతుల పండించిన పంటను కేంద్ర ప్రభుత్వం కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కొంటుంది అన్నారు. భారతదేశానికి అన్నం పెట్టే మొదటి రాష్ట్రం పంజాబ్ అయితే రెండవ రాష్ట్రం తెలంగాణ అని గర్వంగా చెప్పారు. పూర్వం ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో ఉంటే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రస్తుత జాబితాలో తెలంగాణ రెండవ స్థానంలో ఉందన్నారు. రాహుల్ గాంధీ ఏం మాట్లాడకపోయినా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రతినిధులుపాల్గొన్నారు.

డైనింగ్ హాల్‌కు శంకుస్థాపన

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

పట్టణంలోని 3 వార్డు యాదగిరి పల్లిలోని హైస్కూల్ లో మన ఊరు మన బడి కార్యక్రమంలో బాగంగా పిల్లల భోజన సౌకర్యాల కోసం రూ.13 లక్షలతో డైనింగ్ హాల్‌కు మున్సిపల్‌చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, మూడవ వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ రాగిరి రాజు, ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, ఎస్ఎంసీ మాజీ చైర్మెన్ రాచకొండ జానకిరామ్, పాండురంగ, బాలకృష్ణ,స్కూల్ టీచర్స్ , గ్రామస్థులు పాల్గొన్నారు.

పాడిపశువుల వృద్ధి కోసం అందుబాటులో లింగ నిర్ధారణ వీర్యం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

పాడి పశువుల వృద్ధి కోసయి కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాడి పశు వులకు లింగ నిర్ధారిత వీర్యం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు, ప్రస్తుతం ప్రయివేటు డెయిరీల వద్ద మాత్రమే అందుబాటులో ఉందని జిల్లా పశుగణన అభివృద్ధి సంఘం చైర్మెన్ మోతే పిచ్చిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని వీరవెల్లి గ్రామంలో సంబంధిత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 అంకెలు ఉన్న చెవిపోగు వేసిన పాడి పశువులకు లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భాదారణ చేయించి, ప్రత్యేకంగా ఆడదూడలను పొందవచ్చు అన్నారు. వీర్యపు డోసులు ప్రతి మండల కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, రెండు, మూడు నెలలలో అన్ని పశు వైద్యశాలలో, గోపాల మిత్రల వద్ద అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి కృష్ణ, సర్పంచ్ తంగెలపల్లి కల్పనా శ్రీనివాసచారి, ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, పాల సంఘం డైరెక్టర్ కస్తూరి పాండు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, పాల సంఘం చైర్మన్ జిట్టా సరిత శ్రీనివాస్, డాక్టర్లు డాక్టర్ పండిత్ రెడ్డి, నవీన్ రెడ్డి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సురేష్, సూపర్వైజర్ గిరి, మహేష్, గోపాలమిత్రలు బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మలేరియా వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పీహెచ్‌సీ డాక్టర్ నవీన్ కుమార్ అన్నారు. పురపాలక సంఘంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని వీధులలో ఏఎన్ఎం ఆశా వర్కర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నిర్మూలన కోసం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ సుదగాని ఝాన్సీ, సూపర్వైజర్లు యాకయ్య కిష్టయ్య , కటకం సురేష్,ఏఎన్ఎంలు కే సత్యవతి, స్వరాజ్యలక్ష్మి,అనిత,విజయలక్ష్మి,సంతోషి, ఆశ వర్కర్లు ఎర్ర.సువర్ణ, గిరి మాధవి, మాదాసు వాణి, రమ, మున్సిపల్ సిబ్బంది ఆలేటి లింగం , రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో 100 పడగల ఆసుపత్రిని నిర్మించాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు ప్రజల వైద్య అవసరాలను తీర్చే విధంగా 100 పడకల



ఆసుపత్రిని నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలంలోని శర్బనాపురం గ్రామంలో రాజకీయ శిక్షణా తరగతుల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మండలంలోని గ్రామాలకు వెళ్లే దారిలో బ్రిడ్జిల నిర్మాణం చేయకపోవడం వల్లమండలంలోని గ్రామాలలో వర్షాకాలంలో వాగులు రోడ్డుపై నుండి పారి రాకపోకలకు అంతరాయం ఏర్పడి రోడ్డు సంబంధాలు తెగిపోతున్నాయన్నారు వీటి పరిష్కారం కోసం అనేక ఆందోళనలు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో అన్నదమ్ములాగా జీవిస్తున్న వారి మధ్య మత, కుల వైశ్యామ్యాలను పెంపొందిస్తుందన్నారు. ఈనెల 27, 28 తేదీలలో పట్టణంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు సుధ గాని సత్య రాజయ్య, బుగ్గ నవీన్ ,మాజీ గ్రామ శాఖ కార్యదర్శి కారే రాజు, నాయకులు అంగడి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో ఈనెల 30 వ తేదీన జరిగే శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, వారి కల్యాణ మహోత్సవానికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మంగళవారం హైదరాబాదులో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి. ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాములపర్తి రాంబ్రహ్మం చారి, పులిమామిడి శ్రీనివాస్ చారి, వలబోజు లక్ష్మీనరసింహ చారి, పులిమామిడి గణేష్ చారి, పాములపర్తి నరేష్ చారి పాల్గొన్నారు.

ఉపాధి హామీలో ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

- అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఉపాధి హామీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్ట మండలంలోని బహుపేట గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి కూలి ఎంత వస్తుందని తెలుసుకునారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల మేరకు పనిచేసినట్లైతే పూర్తి కూలి (కూలి) పొందవచ్చన్నారు.పని ప్రదేశంలో మస్టర్ రోల్ ప్రకారం కూలీల హాజరు, పని వద్ద సౌకర్యాలను పరిశీలించారు. గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, , కూలీల శాతం పెరిగేలా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో గ్రామపంచాయతీలు కూలీలకు నీడ సౌకర్యం, మంచినీటి వసతి కల్పించాలని సూచించారు. అనంతరం వంగపల్లి గ్రామ పంచాయతీ నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె ప్రభాకర్ రెడ్డి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ సిహెచ్ వెంకటనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ కె సిద్దిరాజు పాల్గొన్నారు.

చలో కమిషనరేట్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

హమలి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 29వ తేదీన హైదరాబాదులోని లోని కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూజిల్లా అధ్యక్షులు దాసరి పాండు కోరారు. మంగళవారం రోజున భువనగిరి మండలంలోని చందుపట్ల, కునూరు, ముస్త్యాల పల్లి గ్రామాల్లో హమలి కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది సివిల్ సప్లై, ఎఫ్సీఐ , మార్కెట్ యార్డ్, రైస్ మిల్లు , బజార్ హమాలి, మార్కెట్ హమాలీలుగా ఏళ్ల తరబడిగా పనిచేస్తున్నారని, హమలి కార్మికులు నిత్యం బరువులు మోయడం వల్ల శరీరం బండ పారిపోతుందన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, చట్టాల అమలు చేయాలని జరిగే ధర్నాలు హమాలి కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు జానీ, బాల నరసింహ, మల్లయ్య, మల్లేశా, కొమురయ్య, ఎల్లేష్, పరమేష్, చిన్న కోటేష్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఈనెల 29వ తేదీన నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో రైల్వే గేట్ ఆవరణలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు , జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డికొండ నర్సయ్య,గుజ్జ ఎల్లయ్య,క్రిష్ణ, శ్రీకాంత్, జూకంటి సిద్దులు,వీరామల్లు,రమేష్,గోపాల్ జగన్,అంగిరేఖుల సత్యనారాయణ,పోతారం నర్సహ్మ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి.

భువనగిరి : అంగనవాడి టీచర్స్ హెల్పర్స్ అండ్ వర్కర్స్ కు గ్రాడ్యుటి అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరిలోని అంగన్వాడి ప్రాజెక్టు ఆఫీసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ సూపర్వైజర్ కు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులకు గ్రా డ్యూటీ యొక్క అర్హత సమస్యల పైన గత సంవత్సరం క్రితం సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పును ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో కరుణ, రుక్మిణి, హేమలత, పద్మ, జయమ్మ, రేణుకా, సాధన, పుష్ప, బాలమణి, వరమ్మ పాల్గొన్నారు.

పబ్లిక్ రీడింగ్ రూమ్ సిద్ధం చేయాలి



నవతెలంగాణ -భువనగిరి

మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం పబ్లిక్ రీడింగ్ రూమ్ త్వరలో ప్రారంభించడానికి సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి అండాళును ఆదేశించారు. మంగళవారం ఆయన రీడింగ్ రూమ్, రిక్రియేషన్ రూమ్ పనులను పరిశీలించారు. విద్యార్థుల కోసం, అలాగే అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తక మెటీరియల్ అందుబాటులో వుంచాలని సూచించారు.

వలిగొండ- సుంకిశాల రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ -వలిగొండరూరల్

వలిగొండ-సుంకిశాల మధ్య అధ్వానంగా మారి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు గురిచేస్తున్న బీటీ రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సుంకిశాల గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి మాట్లాడారు. మూడు సంవత్సరాలుగా రోడ్డు పూర్తిగా ధ్వంసమై ఈ రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్న సుంకిశాల, పులిగిల్ల గ్రామ ప్రజలతో పాటు మోటకొండూరు,భువనగిరి మండలాలకు వెళ్లే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనాఅధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు చేయించాలని డిమాండ్ చేశారు. మే 4 వ తేది వరకు పనులు ప్రారంభించకపోతే సుంకిశాల, పులిగిల్ల గ్రామాల ప్రజలతో పాటు, కార్యకర్తలను సమీకరించి రోడ్డు దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీశాఖ సహాయ కార్యదర్శి మంగ బాలయ్య, నాయకులు ఎడవెల్లి రాములు,కాటేపల్లి పాండు, చెరుకు స్వామి,వేముల రాములు,కాటపల్లి వెంకటేశం,బొదాసు సోమయ్య,ఏనుగు ప్రభాకర్ రెడ్డి, గాడిపల్లి రమేష్,దొడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



త్రిబుల్‌ఆర్ భూ బాధితులకు కాంగ్రెస్ మద్దతు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



త్రిబుల్ ఆర్ భూ సేకరణ లో భాగంగా రాయగిరి రైతులు భూమిని కోల్పోతున్నారని వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. గతంలోని రాయగిరి రైతులు ఒకసారి ప్రాణహిత చేవెళ్ల కాల్వ కోసం, వరంగల్ జాతీయ రహదారి విస్తరణ కోసం, విద్యుత్ లైన్ కోసం తమ భూములు కోల్పోయారని, సర్వస్వం కోల్పోయిన రైతులు, ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు కేంద్రమంత్రి నితిన్ గడ్కరితో మాట్లాడి అలైన్మెంట్ మార్పిస్తామని ప్రగల్భాల్ పలికి, పతా లేకుండా పోయారని ఆరోపించారు. రైతుల భూమిని (200 ఎకరాలు) కేంద్రం తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి 100, 200 రియల్ ఎస్టేట్ వ్యాపారంతో వెంచర్లు చేస్తూ అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. యాదగిరిగుట్ట అవతల నుంచి పోయే అలైన్మెంట్ ని రాయగిరి గుండా మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, మండల కోర్ కమిటీ సభ్యులు పాశం శివానంద్, నానేము కృష్ణ, పల్లెర్ల యాదగిరి, చిక్కుల వెంకటేశం, మట్ట శంకర్ బాబు, గుమ్మడేల్లి రమేష్, విట్టల్ వెంకటేశం, అవిశెట్టి పాండు యాదవ్, రైతులు పాల్గొన్నారు.

పంట నష్టం అంచనాపై కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ- భువనగిరిరూరల్



పంట నష్టం ఎలా అంచనా వేయాలో కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం నుండి వచ్చిన సూచనలను సవివరంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడత పంట నష్టంలో భాగంగా 10,450 ఎకరాలలో పంట నష్టంను రైతుల వారిగా బ్యాంకు అకౌంట్ నంబర్లతో సహా సేకరించి ఈ నెల 29 నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి కె అనురాధ, జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి అన్నపూర్ణ , శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా మర్కెటింగ్ అధికారి సవిత , ,మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -రామన్నపేట



న్యాయవాదుల రక్షణ కోసం రక్షణ చట్టాన్ని వెంటనే అమలులోకి తేవాలని ఐలు జిల్లా అధ్యక్షులు మావిడి వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం ఐలూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదరక్షణ చట్టన్ని ఏర్పాటు చేయాలని ఈనెల 29న హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, నాయకులు రాందాసు, యాదయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరు రూరల్ .



మేడే వేడుకల సందర్భంగా గాంధీభవన్లో నిర్వహించే కార్యక్రమానికి పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి హాజరుకావాలని ఉమ్మడి రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు జనగామ ఉపేందర్ రెడ్డి మంగళవారం వారి నివాసంలో కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

షర్మిల అరెస్టును నిరసిస్తూ ర్యాలీ

నవతెలంగాణ - నాగారం

వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు చెల్క సైదులు,వైఎస్ఆర్‌టీపీ నాయకులు పరమేశ్, రమేశ్, రాము, అంజయ్య, ఏపూరి యాకయ్య, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి సీపీఐ ప్రచారానికి విశేష స్పందన

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇంటింటికి సీపీఐ ప్రచారానికి విశేషస్పందన లభించిందని సీపీఐ జిల్లానాయకులు దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు.'మోడీ హటావో దేశ్ బచావో'' అనే నినాదంతో ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిల్లేపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణకార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయకార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావులసత్యం, సీపీఐ చిల్లేపల్లి గ్రామశాఖ కార్యదర్శి కొండా అంజయ్య, నేరేడుగొమ్మ శ్రీను, వెంకన్న, పుట్టయ్య, కోటమ్మ, శ్రీనివాస్, రాజు, వెంకటరమణ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మలేరియా దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-అర్వపల్లి

అంతర్జాతీయ మలేరియాడే ను పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి మణిదీప్ మాట్లాడుతూ 2030 వరకు భారత దేశం నుండి మలేరియాను పూర్తిగా నిర్మూలించడం లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.మలేరియాను హాని కలిగించే అడ అనాఫిల్స్ దోమ మన ఇంటి పరిసరాల్లో స్థావరం ఏర్పాటు చేసుకొని రాత్రి పూట మాత్రమే కుట్టడం జరుగుతుందని తెలిపారు.ఇంటి పరిసరాల్లో, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని,లార్వా(తోకపురుగులు) లేకుండా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ చరణ్, కె.వీరయ్య, ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-నాగారం

మండలంలోని వివిధ గ్రామాలలోవిధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు వెళ్తున్న తరుణంలో మంగళవారం తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్‌కు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కొమ్ము అరుణ్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి నాలుగేండ్లు గడుస్తున్నప్పటికీ క్రమబద్ధీకరణ చేయకపోవడంతో ఈనెల 28 తారీకు నుండి సమ్మె నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్,పోలీస్ కార్యాలయాల్లో ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు ఈ సమ్మెను పంచాయతీ కార్యదర్శులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీరేందర్ భవాని శ్రీనివాస్ సతీష్ సంతోష్ అంబేద్కర్ శివ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ ప్లీనరీకి తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో మంగళవారం జెండా పండుగ చేసుకొని మండల ఉపాధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కోదాడలో జరుగుతున్న బీఆర్ఎస్ సమావేశానికి నాయకులు తరలివెళ్లారు.తరలిన వారిలో పజ్జూరి పెద్దవెంకన్న , కుంచెం భద్రయ్య, ఎంపీటీసీ మద్ది మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బానోతుమధు, బొర్రాజు రాములు, మండవ రాము, కారింగుల సైదులు, దుర్గయ్య, కారింగుల లింగయ్య పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలో మంగళవారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు పార్టీ కార్యకర్తలతో కలిసి గులాబీ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ప్రతిగ్రామం నుండి మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పార్టీ ప్లీనరీ సమావేశానికి నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-మర్రిగూడ

భారత దేశంలో కుల వ్యవస్థను కూకటివేళ్లతో పీకి వేయాలని,కుల వ్యవస్థకు మూలమైన మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పూలే,అంబేద్కర్ జన జాతరకు సంబంధించిన కరపత్రాన్ని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్టు శివకుమార్‌తో కలిపి విడుదల చేసి మాట్లాడారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.కార్మికులు, కర్షకులు ఉద్యోగులు ప్రజాసంఘాల నాయకులు, కవులు, మేధావులు రాజ్యాంగ రక్షణకై నడుం బిగించాలన్నారు. ఈనెల 28న నల్గొండలోని ఎన్‌బీఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే పూలే అంబేద్కర్ జాతరకు మర్రిగూడ మండలం నుండి జనం వేలాదిమంది తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ జాతరకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాశీం,కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు,నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో



కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు గంటేల కలమ్మ, మలిగే యాదయ్య, నారపాక ఆంజనేయులు, దాసరి ఇస్తారి,రఘుపతి, పురుషోత్తం, బరిగెల బుగ్గయ్య, నక్క సిరియాల, అంజినాయక్, పాపాచారి,తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా మేడే ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఊరూరా మేడే ఘనంగా నిర్వహించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ అన్నారు.మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఆ సంఘం జిల్లా నాయకులు గుంజ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఆ సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు ప్రభుత్వ రంగ పారిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడదామని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చింతమల్లసైదులు, గ్రామ అధ్యక్షులు గొల్లమల్లఉపేందర్, మద్దెల సతీష్, గుంజ గోవిందరాజు, చింతమల్ల మట్టయ్య, కత్తి గురవయ్య, ఎర్రయ్య, మంగయ్య, నాగాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఛలో లేబర్ కమిషనర్ కార్యాలయాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 29న ఛలో హైదరాబాద్ లేబర్ కమిషన్ కార్యాలయాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధర్నాకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో హమాలీ మేస్త్రీలు జగపతి, శంకర్, ఒగ్గుశ్రీను, వెంకన్న, మంగే హనుమంతు, లింగ, పాండు తదితరులు పాల్గొన్నారు.



నర్సరీ, శ్మశాన వాటిక తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో డీఆర్డీఏ జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి నర్సరీని, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తడి చెత్తను పొడి చెత్తను వేర్వేరుగా చేసి డంపింగ్ చేయాలని సూచించారు. నర్సరీలో ప్రైమరీ బెడ్స్ ఏర్పాటుతో పాటు, పూల మొక్కలు, ఆయుర్వేదిక్ మొక్కలు పెంచాలని సూచించారు. ఆయన వెంట సీటీఏ శివకుమార్, కార్యదర్శి సిద్దేశ్వర్, టీఏ మర్రి రమేష్ ఉన్నారు.

బీఆర్ఎస్ ప్లీనరీకి తరలిన మండల నాయకులు

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు మండలకేంద్రంలోని ధనలక్ష్మీఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన నియోజకవర్గస్థాయి ప్లీనరీ సమావేశానికి మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ప్లీనరీ సమావేశానికి వెళ్ళటాని కంటే ముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయా గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, వైస్ఎంపీపీ కట్కూరి వెంకటేశం,ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య, బచ్చు రామకృష్ణ, దళితబంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, నల్ల యాదయ్య, వర్కాల వెంకటేష్, కొట్టం శివ యాదవ్, సిలువేరు విష్ణు, నక్క యాదయ్య, వరికుప్పల వెంకన్న, అయితగోని నర్సింహ, బుర్ర లక్ష్మయ్య, పందుల రాములు, పందుల యాదయ్య, కొంపల్లి నాగరాజు, ఎడ్ల శ్రీరాములు, ఎడ్ల కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలను సృష్టిస్తున్న కేంద్రం

● నియోజకవర్గ ప్లీనరీలో శాసనమండలి చైర్మెన్ గుత్తా

నవతెలంగాణ-మిర్యాలగూడ

మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ది పొందాలని కేంద్రం కుట్ర చేస్తున్నదని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆరోపించారు.మంగళవారం స్థానిక శ్రీమన్నారాయణ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు.అంతకుముందు అన్ని వార్డుల్లో గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి ప్లీనరీకి తరలివచ్చారు.ప్లీనరీ వేదికపై అంబేద్కర్,జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలేసి వారితో పాటు అమరవీరులకు నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషుల మధ్య మత విద్వేషాలు సృష్టించి రాష్ట్రంలో అశాంతి కలిగించాలని చూస్తున్నారని విమర్శించారు. కులాల మధ్య విభేదాలు వచ్చే విధంగా బహిరంగ సభల్లో బీజేపీ అగ్ర నాయకులు ప్రసంగిస్తున్నారని ధ్వజమెత్తారు ముస్లిం రిజర్వేషన్ ఎత్తివేస్తామని అమిషా చెప్పడం సరైనది కాదన్నారు.తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని, దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు చేయబడుతున్నాడని గుర్తు చేశారు.కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని యాదాద్రి విద్యుత్ ప్లాంట్ లిఫ్ట్‌లో ఏర్పాట్లు పూర్తి కావాలంటే ఎమ్మెల్యేగా భాస్కరరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ఎంపీపీ నూకల సరళ హనుమంతురెడ్డి, రవీనా,బాలాజీ నాయక్, జెడ్పీటీసీ లలిత హాతీరాం, ఇరుగు మంగమ్మ వెంకటయ్య, వైస్‌చైర్మెన్ కుర్ర విష్ణు, నాగార్జునచారి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వింజం రాజేంద్రప్రసాద్, నల్లమోతు సిద్దార్థ, శ్రీధర్, షోహెబ్, సర్పంచులు,ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ పీఏసీఎస్ చైర్మెన్ కుంట సురేందర్‌రెడ్డి, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, కనుకు పద్మ శ్రీనివాస్,ఉపసర్పంచ్ పులిచేర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి జగదీష్ రెడ్డి సూచనలతో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగందర్ సూచనలతో బీఆర్ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య, కీర్తి వెంకట్రావు, కుక్కడపు నరేష్ గౌడ్, ఒగ్గు గోపి, మరికొన్ని గ్రామాల్లో సర్పంచులు జెండాలను ఆవిష్క రించారు. అనంతరం గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం వివిధ గ్రామాల నుండి ప్లీనరీ సమావేశానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌ఎస్‌లో...

అనంతగిరి : మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాను గ్రామ నాయకులు ఘనంగా ఆవిష్కరణ చేశారు.అనంతరం కోదాడలో జరుగు నియోజకవర్గ స్థాయి పార్టీ ప్లీనరీ సమావేశానికి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ఎస్ : మండలకేంద్రంలోని ఇస్తాలపురం గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో. మండల కార్యదర్శి బత్తుల ప్రసాద్, జిల్లా నాయకులు మర్లచంద్రారెడ్డి, కొనతం సత్యనారాయణరెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణ సాధనే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-చండూర్

ఆరోగ్య తెలంగాణను సాధించడం లక్ష్యంగా కల్వకుంట్ల, సీఎం చంద్రశేఖర రావు సారధ్యంలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు కంటిచూపు రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమన్ని మంగళవారం ఒకటవ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు భూతరాజు దశరథ, వార్డు అధ్యక్షులు రాం గోపాల్, నెల్లూరు శ్రీనివాసులు, పున్న సైదులు, లతీఫ్ పాషా, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో కానరాని ఉద్యమకారులు

- రెండు విడుతలుగా ఆత్మీయ సమ్మేళనాలు
- మొదటి ఆత్మీయ సమ్మేళనంలో ముగ్గురు బీఆర్ఎస్ సర్పంచులు డుమ్మా
- రెండవ ఆత్మీయ సమ్మేళనంలో ఆరుగురు బీఆర్ఎస్ సర్పంచులు డుమ్మా

నవతెలంగాణ-చిట్యాల

నియోజకవర్గం లో అందరిని కలుపుకొని ప్రజలలో ఉండాలనే ఆత్మీయ సమ్మేళనా లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ఆత్మీయ సమ్మేళనాలకు సీనియర్ నాయకులు రాకున్నా నకిరేకల్ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారిని పట్టించుకోనే పరిస్థితి కనిపించడం లేదు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించే మీటింగ్ లకు ఉద్దేశ్యపూర్వకంగానే ఆహ్వానించడం లేదని పలువురు నేతలు అంటున్నారు.అసంతృప్తి నాయకులు చేసిన విమర్శలపై మాట్లాడవద్దంటూ కార్యకర్తలకు తమ నేతలు ఆదేశించడం గమనార్హం. ఏదేమైనా.. బీఆర్ఎస్ లీడర్లంతా కలిసి ఉండి, ప్రతిపక్షాలను ఓడించేందుకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్టు చెప్తున్నా నేతల మధ్య ఆత్మీయ కనిపించడం లేదు. నాలుగేండ్ల నుంచి కేవలం సీనియర్ నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు మాత్రమే పార్టీలో ముందుంటూ సాధారణ కార్యకర్తలను, సభ్యులను పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఉద్యమ కాలంతోపాటు ఆ తర్వాత కూడా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించినటికీ కొద్ది రోజుల నుంచి వారు నిర్లక్ష్యానికి గురవుతున్నారని అంటున్నారు. అలాగే పార్టీలో కొత్తగా చేరిన వారికి ఎక్కువ ప్రాధాన్యం లభిస్తుండడం, కొంతమంది సీనియర్ నాయకులకు ఆశించిన మేరకు గుర్తింపు రాకపోవడంతో అసంతృప్తికి ఆజ్యం పోస్తోందంటున్నారు. నకిరేకల్ నియోజకవర్గం లో అందుకు భిన్నంగా ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వర్గీయులే ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొంటున్నారు.అసంతృప్తి నేతలను,ఇతర వర్గాల నేతలను, తెలంగాణ ఉద్యమకారులను కలుపుకోవాలని అధిష్టానం నుండి ఆదేశాలు ఉన్నా అందుకు భిన్నంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.చిట్యాల మండలం లో చిట్యాల పట్టణ మున్సిపలిటి ,18 గ్రామాలకు గాను రెండు విడతలుగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు.మొదటగామార్చి 28 వతేదిన చిట్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో చిట్యాల పట్టణం, వనిపాకల , వట్టిమర్తి, నేరడ, ఎలికట్టె, తాళ్ల వెల్లంల,వెంబాయి గ్రామాలకు గాను ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఆరు గ్రామాలకు గాను ఐదు గ్రామాల సర్పంచులు బిఆర్ఎస్ కు చెందిన వారు కాగా ఒక గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు అయి ఉండగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు సర్పంచ్ లు సమ్మేళనంలో పాల్గొనలేదు, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిట్యాల మండలం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఈ నెల7 తేదీన ఏర్పాటు చేసి , 12వ తేదీన ఆత్మీయ సమ్మేళనం సుంకెనపల్లి, గుండ్రాంపల్లి, ఏపూర్, పేరపల్లి, బొంగోనిచెరువు, వెలిమినేడు, పిట్టంపల్లి, పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ గ్రామాలకు గాను నిర్వహించాలని నిర్ణయించారు. ఈనెల 12 వతేదిన వెలిమినేడు గ్రామ పరిధిలో గల శివం గార్డెన్ లో నిర్వహించారు.11 గ్రామాలలో రెండు గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారు కాగా, తొమ్మిది గ్రామాల సర్పంచులు బీఆర్ఎస్‌కి చెందిన వారు కాగా, ముగ్గురు సర్పంచ్ లు మాత్రమే ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు, ఆరుగురు సర్పంచ్ లు ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొనక పోవడంపై పలు అనుమానాలకు , పలు చర్చలకు దారితీస్తుంది.ఉద్యమకారులు, అసంతృప్తితో ఉన్న నాయకులకు ఎక్కడ చోటు దక్కకపోవడంతో పాటు, పార్టీ కార్యక్రమాలు కూడా తెలియజెప్పక పోవడం గమనార్హం.ఇప్పటికైనా అధిష్టానం కలగజేసుకొని చర్యలు చర్యలు చేపట్టకపోతే నష్టం జరిగే ప్రమాదం పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.



ధరణి ఆపరేటర్లను బదిలీ చేసిన అధికారులు

- 'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-చింతపల్లి



నవతెలంగాణ జిల్లా సంచికలో మంగళవారం ప్రచురితమైన 'రియల్ ఎస్టేట్ ఆఫీస్‌గా మారుతున్న తహసీల్దార్ కార్యాలయం' అనే కథనానికి జిల్లా అధికార యంత్రాంగం స్పందించి వెంటనే ధరణి ఆపరేటర్లను బదిలీలను చేపట్టారు. చింతపల్లి ధరణి ఆపరేటర్‌ను నేరడుగొమ్ము తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ చేశారు. అదేవిధంగా గత 19న నవతెలంగాణ జిల్లా సంచికలో వచ్చిన డిజిటల్ సంతకం పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న తహసీల్దార్ అనే కథనానికి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు స్పందించి మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఎకరం ఏడు గుంటలకు డిజిటల్ సంతకం పెట్టకుండా ఇబ్బంది పడుతున్న మహిళా రైతు ముద్దం సుమతమ్మ బాధితురాలిని,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.చిన్న, సన్న కారు రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా పనిచేయాలని తహసీల్దార్‌ను హెచ్చరించారు.డాక్యుమెంట్ ఉన్న దాన్ని ఇంప్లిమెంటేషన్ చేసి డిజిటల్ సంతకం పెట్టకుండా ఎందుకు ఆపుతున్నావో అర్థం కావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ముద్దం సుమతమ్మ 1.07 ఎకరాల భూమిని డిజిటల్ సంతకం చేయించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.రైతులను ఇబ్బంది పెట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా వ్యవరించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం మహిళా రైతు ముద్దం సుమతమ్మ అదనపు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

మంచినీటి సమస్యను పరిష్కరించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



మండలపరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయతీలో ఎంపీపీ దూ వా వి ఏ ల రేఖాశ్రీధర్‌రెడ్డి తన స్వంత ఖర్చులతో నూతన బోర్ వేయించి, మోటార్ పంపుసెట్‌ను మంగళవారం ఏర్పాటు చేశారు.వివరాలు వేసవి కాలం దృష్ట్యా మాజీ సర్పంచ్ కుంభం పుల్లారెడ్డి ఇంటి సమీపంలోని లక్ష్మీనగర్ కాలనీవాసులు నీటి కొరతతో నాలుగేండ్ల నుండి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయాన్ని ఎంపీటీసీ సుమలత భాస్కర్ ద్వారా తెలుసుకున్న ఎంపీపీ బోరు వేయించారు.అనంతరం ఆమెను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సుమలత భాస్కర్, ఉప సర్పంచ్ మూడావత్ మంగ్యా నాయక్, ఎంపిటిసి రామావత్ జగన్ నాయక్, రాణి రాజు నాయక్, చేపూరి కార్తీక్, రమేష్ నాయక్, సేవా నాయక్, యం.డి ఖదీర్, నాగేంద్ర పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులు పండించినటువంటి పంటని యుద్ధ ప్రాతిపదికను కొనుగోలు చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు రైతులను పట్టించుకోకుండా ఆత్మీయ సమ్మేళన మనీ విందులు వినోదాలతో ఆనందంగా ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తున్నారని ఆరోపించారు. చౌటుప్పల్, నారాయణపురం, పోచంపల్లి మండలంలో గత మూడు రోజుల నుంచి పడ్డటువంటి వడగళ్ల వాన విషయంలో ఇంతవరకు అధికారులు సందర్శించి అంచనా వేయకపోవడం విడ్డూరంగా ఉందనారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, బిజెపికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సత్యం, పట్నం శీను, ఉమాశంకర్ , కౌన్సర్లు బుర్ర రాకేష్, రత్నపురం బలరాం, ఉదయగిరి విజయ్, ఉడుత భాస్కర్, వల్లపు అశోక్, అశోక్ రెడ్డి, ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

చలో లేబర్ కమిషనరేట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ- మోటకొండూర్

ఆల్ హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 29వ తేదీన హైదరాబాదులోని కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియుజిల్లా అధ్యక్షులు దాసరి పాండు కోరారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హమాలీ కార్మికుల వద్ద ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడం లేదన్నారు. ఏళ్ల తరబడిగా అనేక రకాలుగా పనిచేస్తున్న హమాలీ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కనకయ్య ,బాలయ్య , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

చేపలు పెట్టేందుకు వెళ్లిన వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి



నవతెలంగాణ -బొమ్మలరామారం

చేపలు పెట్టేందుకు వెళ్లి వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన యాదాద్రి జిల్లా బొమ్మల రామారం మండలం మల్యాల గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హాజీపూర్ గ్రామానికి చెందిన పక్కీరు శ్రీనివాస్ రెడ్డి మల్యాల కాజీపేట మధ్య నాలుగు ఎకరాల భూమిని తన రియల్ వ్యాపారం కోసం కొనుగోలు చేసి అదే స్థలంలో ఓ గృహాన్ని నిర్మించి ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రం గుంటూరు ఏమిలేని వారి పాలెంకు చెందిన దాసరి కృపారావు అలియాస్ వెంకట్ (38)ను పనిలో పెట్టుకున్నాడు.అయితే రోజు వారీగా పక్కీరు శ్రీనివాస్ రెడ్డి భూ భాగంలో పని చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్న కృపా రావు గ్రామంలోని కొంత మంది తనకు పరిచయం ఉన్న వ్యక్తులతో ప్రతి రోజు మద్యం సేవిస్తూ కరెంటు ను ఉపయోగించి చేపలు పడుతూ శ్రీనివాస్ రెడ్డి కి పంపుతూ ఉండేవాడు. సోమవారం కూడా కరెంటును ఉపయోగించి చేపలు పట్టేందుకు వెళ్లి మృత్యువాత పడ్డాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు గ్రామంలోని కొంత మంది తన స్నేహితులతో కలిసి మద్యం సేవించి కరెంటు ను ఉపయోగించి చేపలు పట్టేందుకు వెళ్లి మృత్యువాత పడ్డాడా లేక ఇతరేతర కారణాలు ఏమైనా ఉన్నాయ అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించినట్టు సమాచారం. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం భువనగిరి ఏరియాసుపత్రికి తరలించారు పోలీసులు.మృతుని తల్లి దాసరి నాగమల్లేశ్వరి ఫిర్యాధు మేరకు బొమ్మలరామారం పోలీస్ స్టేషన్లో ఎస్సై కేసు నమోదు చేశారు.

విద్యుత్ కార్మికుల ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ -రాజాపేట

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ కార్మిక సంఘాలు చలో ప్రగతి భవన్‌కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం ఉదయం విద్యుత్ కార్మిక సంఘ నాయకులు కాలె మహేష్, బాల నరసింహ, సాయినాథ్ లను ముందస్తు అరెస్టుల పేరిట రాజాపేట మండల పోలీస్ స్టేషన్ కు తరలించారు.. ఈ సందర్భంగా విద్యుత్ కార్మికులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము ప్రకాష్, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు గొల్లూరి ప్రభాకర్, రవి తదితర సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.. ఈ సందర్భంగా బీసీ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళనకు సిద్ధమవుతున్న విద్యుత్ కార్మికులను అరెస్టు చేయడం సరైన విధానం కాదన్నారు.

ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలి

నవతెలంగాణ -రామన్నపేట

తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్.కె చాంద్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పథకాలలో 20 శాతం వాటా కేటాయిస్తూ నెలకు 20 వేలపెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఉద్యమకారులు ఆళ్ల బాలకృష్ణ, బెద్దె లింగస్వామి, దండిగ నరసింహ, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్య పై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడిని ఖండించండి

ప్రజా సైన్స్ వేదిక జిల్లా అధ్యక్షులుకొదారి వెంకటేష్

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం చరిత్ర, సైన్స్ పై చేస్తున్న విధ్వంస దాడిని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని ప్రజా సైన్స్ వేదిక జిల్లా అధ్యక్షులు కొదారి వెంకటేష్ కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పదవ తరగతి పాఠ్యాంశాలైన డార్విన్ జీవపరిణామం- పునరుత్పత్తి, మొగల్ చరిత్ర, గాంధీ హత్య, గుజరాత్ అల్లర్లు మొదలగు పాఠ్యాంశాలను తొలగించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా నూతన విద్యా విధానం కేంద్ర ప్రభుత్వం విద్యా విధానంను విధ్వంసం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానం అందించాల్సిన ప్రభుత్వం చరిత్ర, సైన్స్‌కు సంబంధించిన పాఠ్యాంశాలు తొలగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుమారు 1800మంది ప్రొఫెసర్లు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు కేంద్ర విద్యా సంస్థ ఎన్ సి ఇ ఆర్ టి (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) కి లేఖలు రాశారని ఆయన గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ప్రజలు, విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులందరూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండలంలోని అక్కనెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసే రాజేశ్వరి నరసింహ, వార్డ్ మెంబర్ శంకరి బాలరాజు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గుడిసె నరసింహ, గూడూరు బాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శంకరి సురేష్, కోశాధికారి బుంగభట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించి, జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్, ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ , వార్డు సభ్యులు ,వివిధ విభాగాల అధ్యక్షులు ,కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: మండలంలోని కొలనుపాక, రాఘవపురం, తూర్పు గూడెం, కొల్లూరు, శర్బనాపురం, షారాజీపేట, మందనపల్లి గ్రామాలలో నియోజకవర్గ స్థాయి మీటింగ్ ఏర్పాటు చేసిన ప్లీనరీ సమావేశానికి బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు..ముందుగా గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, కరిక మల్లేష్, జనగాం వెంకట పాపిరెడ్డి ,అంగడి బిక్షపతి ,సుంచు మహేందర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం , సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,బుక్క రాంప్రసాద్, వంగాల శ్రీశైలం, బండ పద్మ పర్వతాలు, మాజీ ఎంపీటీసీ అంజయ్య ,ఉప సర్పంచ్ లు కంతి మహేందర్, సత్యనారాయణ పరిధి పద్మ ,వార్డు సభ్యులు తోడేటి నరేందర్, జంగా పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కరాటే క్యాంపు
నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కరాటే క్యాంపును మంగళవారం ప్రారంభించారు.మున్సిపల్‌చైర్మెన్ అల్లంపల్లి నరసింహ, అధ్యక్షుడు జానీయాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్‌నాయక్, సభ్యులతో కలిసి కరాటే క్యాంప్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అద్భుతమన్నారు. ముఖ్యంగా కరోనా టైంలో చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్,కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమేష్, భాస్కర్‌రెడ్డి,తాళ్ల సురేష్, సముద్రాల వెంకన్న, మాకం మహేష్, జగదీష్, శ్రీనివాస్ యాదవ్, గిరి, ఖాజా, కరాటే మాస్టర్స్ శ్రీను, వెంకట్, జి వెంకట్, ఆకాష్ ,ధనుష్, డాన్స్ మాస్టర్ జగన్, చంద్రకళ, శంకర్, నరసింహ, క్రీడాకారులు, కళాకారులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
నవతెలంగాణ-దామరచర్ల

హమాలీ వర్కర్స్‌కు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బి.దయానంద్ డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలో ఐకేపీ సెంటర్‌ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన హమాలీ కూలిరేట్ల పట్టికను అమలు చేయాలని కోరారు.ఈనెల 29న జరిగే కమిషనరేట్ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పర్వతాలు, రాంమల్లయ్య, పగిడి వెంకటేశ్వర్లు,సీఐటీయూ అధ్యక్షులు ఎస్‌కె.సుభాని,గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

వినూత్నరీతిలో వీఓఏల నిరసన
నవతెలంగాణ-నాంపల్లి

ఇందిరా క్రాంతి పథకం గ్రామ సంఘం సహాయకులు 9వ రోజు సమ్మెలో భాగంగా మంగళవారం కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి మద్దతు తెలిపి మాట్లాడారు.ఈకార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షురాలు ఎస్‌కె సైదాభేగం, అలివేలు, రోజారాణి, సంతోష, మాధవి, పాల్గొన్నారు.

మర్రిగూడ :మర్రిగూడ మండలకేంద్రంలో ఐకేపీవీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది.సమ్మెలో భాగంగా వీఓఏలు కండ్లకు గంతలు కట్టుకొని వీఓఏల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి నిరసన తెలిపారు.కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు చంద్రకళ, మంజుల, సిరియాల, గోపాల్ పురుషోత్తం, భీమ్‌జి, పద్మ, జ్యోతి, మానస, సుమలత, సునంద, విజయ, కవిత, కరుణ, యాదమ్మ, కల్పన, శోభ, భారతమ్మ, వనజ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం
నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు చెప్పారు.ఆపార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయిలో ప్రజా చైతన్యజాతాను మిర్యాలగూడ మండలం యాద్గారిపల్లి గ్రామంలో ఆమరవీరుల స్థూపం దగ్గర నుంచి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతోన్మాదాన్ని ప్రజా వ్యతిరేక విధానాన్ని సమగ్ర అభివృద్ధికై ప్రజా చైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు కృష్ణాజిల్లాలో తెలంగాణ వాట తేల్చాలని రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ చేపడుతున్న ప్రచారంలో ఆందోళన భాగంగా మిర్యాలగూడలో నిర్వహిస్తున్నామన్నారు. మిర్యాలగూడ పట్టణంలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని, ఆ రింగ్ రోడ్డును శెట్టిపాలెం మీదుగా యాద్గారిపల్లి నుండి అవంతిపురం అక్కడి నుండి ఆటోనగర్‌లో కలపాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, దామరచర్ల, వేములపల్లి మండలాల కార్యదర్శులు ధీరావత్ లింగానాయక్, లింగానాయక్, జిల్లా యాదగిరి, గువ్వల అంజయ్య, దేవరకొండ చంద్రమౌళి, వలపట్ల వెంకన్న, రామలింగం, గువ్వల వెంకటయ్య, మహిళా సమైక్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ,ఎస్‌కె.షమీమ్, బంటు రాజేశ్వరి, ఎర్రబోతు పద్మ, నెహ్రూనాయక్, తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు రాక
నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహెజాది నేడు నల్గొండ జిల్లాకు రానున్నారు.ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్,వివిధ శాఖల అధికారులతో ప్రధాన మంత్రి నూతన15 సూత్రాల కార్యక్రమం,మైనార్టీ ల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాల పై సమీక్షించనున్నారు.మధ్యాహ్నం 3 గంటలకు జైన్,పార్శి, సిఖ్,బౌద్ధ,క్రిస్టియన్,ముస్లిం మైనార్టీ ప్రముఖ ఆధ్యాత్మిక నాయకుల తో అర్ అండ్ బి అతిథి గృహం లో సమావేశం నిర్వహిస్తారు.

అంబేద్కర్ జనజాతర సభను జయప్రదం చేయండి
నవతెలంగాణ-చిట్యాల టౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగసంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే చర్యలను నిర్ణతీస్తూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అంటూ ఈ నెల 28వ తేదీ న జరిపే పూలే, అంబేద్కర్ జన జాతర సభను జయప్రధం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య కోరారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్ జన జాతర కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో యస్ బీ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఈ సభలో రాష్ట్ర, జిల్లా మేధావుల ప్రసంగాలతో పాటు ఆట, పాట, మాట వంటి కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించే ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి స్కైలాబ్ బాబు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ తదితర నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శేపూరి సుదర్శన్, బీఎస్పీ మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పోకల ఎలిజబిత్, సీపీఐ నాయకులు బొలుగూరి లింగయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు, రుద్రారపు పెద్దులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ శ్రీను,



ఎంఆర్‌పీఎస్‌నాయకులు పాల క్రిష్ణ, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఈ సం రాజు, బొడ్డు బాబు రావు, రజక సంఘం జిల్లా నాయకులు ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజా సంఘాల, సామాజిక సంఘాల నాయకులు కొంపెల్లి అశోక్, అక్కనపల్లి నాగయ్యయల్లంల వీరయ్య, గ్యార శేఖర్, ఎల్లేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమ్మెకు అఖిలపక్ష నాయకుల మద్దతు
నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల మండలకేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం కండ్లకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సీపీఐ(ఎం), టీడీపీ, బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ రజక సంఘం, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష,. అవి శెట్టి శంకరయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల నాయకులు రుద్రవరం పెద్దలు, అక్కనపెల్లి నాగయ్య, యాదయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శేపూరి సుదర్శన్, మండల నాయకులు కొంపెల్లి అశోక్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు గార మారయ్య, బీఎస్పీ మండల నాయకులు పోకల తేజ విత్, మండల ఉపాధ్యక్షులు గారి శేఖర్ టౌన్ అధ్యక్షులు అవి రెడ్డి ప్రశాంత్, గాదే ఎల్లేష్, జిట్ట నరసింగరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాల కృష్ణ, ఏరాసాని గోపాల్. కేవీపీఎస్ జిల్లా నాయకులు బాబురావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షునికి సన్మానం
నవతెలంగాణ,-మిర్యాలగూడ

ఇటీవల నల్లగొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘం సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కాతోజు నాగాచారిని మిర్యాలగూడ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం తరపున మంగళవారం సన్మానించారు.ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి గడగోజు చంద్ర శేఖర్, మండల అధ్యక్షుడు ఈశ్వరాచారి మాట్లాడారు.కొంతకాలంగా మండల కమిటీ గౌరవ అధ్యక్షునిగా, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా విశ్వబ్రాహ్మణుల సంఘటితం కోసం ఐక్యత కోసం విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసంఆయన పాటుపడుతున్న కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఇనుగుర్తి గోవర్ధనాచారి, చేర్యాల వెంకటాచారి, కార్పెంటర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులుదేవులపల్లి అశోక్‌చారి, కార్యదర్శి వెంకటాచారి, మండలకమిటీ నాయకులుశ్రీనివాస్, ఆచారి, కోరెళ్ల మట్టయ్యచారి, తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలంతా కేసీఆర్ పాలనను స్వాగతిస్తున్నారు
నవతెలంగాణ-మునుగోడు

దేశంలోని ప్రజలంతా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఏ రాష్ట్రానికి వెళ్లిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన కావాలనే లక్ష్యంతో స్వాగతం పలుకుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు .మంగళవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్లీనరీ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేశారు.ముఖ్య అతిథిగారాష్ట్ర ఎడ్యుకేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ. అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ కంకణం చుట్టారని ఎక్కడా లేని విదంగా దేశంలో రాష్ట్రం అభివృద్ధి జరిగిందన్నారు.దేశం బాగు కోసం పక్క రాష్ట్రాల నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్ బలపడుతుంది, దేశంలో బీజేపీ ని వ్యతిరేకించే సందర్భంలు జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల మాట్లాడుతూ.తెలంగాణ వస్తేనే మన సమస్యలు పరిష్కరాం అవుతాయియని రాష్ట్రాల అభివృద్ధి దయంగా చిన్న రాష్ట్రాలతో అభివృద్ధి జరుగుతుందని అహింసా మార్గంలో సీఎం కేసీఆర్ ఎన్నో



ఉద్యమాలు చేసి నూతన తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం.అని తెలిపారు మునుగోడు ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు వస్తేనే అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని, కెసిఆర్ అడుగులు అడుగు వేసి ఎన్ని ఉద్యమాలతో సాధించుకొని మునుగోడు ప్రాంతాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకున్నాం నాడు ఉద్యమ సమయంలో రెండు ఉద్యమాలు చేస్తుంటే అరెస్టు చేసి డిసిఎంలో వేసే ఆరోజు చనిపోయారు అనుకున్నా అభివృద్ధి చేయాలనే దేవుడు నన్ను ఎన్ని రోజులు బతికించి ప్రాంతా రుణం తీర్చుకునేలా చేశారు అని గుర్తు చేసారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , మునుగోడు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి , ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ , వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్ , వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం
నవతెలంగాణ-కేతపల్లి

మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు , నాయకులు పాల్గొన్నారు.

చండూర్ : బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీలో భాగంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో మున్సిపాలిటీ అధ్యక్షులు భూతరాజు దశరథ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కోడి వెంకన్న , అన్నెపర్తి శేఖర్ , చిలుకూరి రాధికా శ్రీనివాసులు గార్లు , సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముడిగ ఎర్రన్న యాదవ్ , టౌన్ మైనార్టీ అధ్యక్షులు లతీఫ్ పాషా, సీనియర్ నాయకులు , వార్డు అధ్యక్షులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పార్టీ శ్రేణులు జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్‌కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలో మరోసారి ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్యను గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరేళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య కోనేటి కృష్ణ, సిలివేరు మౌనిక శేఖర్ జిట్ట పద్మా బొందయ్య, వనమా వెంకటేశ్వర్లు, షీలా సత్యనారాయణ, కాకులారపు బోర్ర రెడ్డి , మారగోని రమేష్, కోనేటి ఎల్లయ్య, దాసరి నరసింహ, గంట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: నకిరేకల్ మాజీ శాసనసభ్యులు ఉద్దీపన చైర్మన్ శ్రీ వేముల వీరేశం నాయకత్వంలో చిట్యాల మండలంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు కాటం వెంకటేశం గ జెండాను ఎగరవేశారు. అనంతరం నకిరేకల్‌లో వేముల వీరేశం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి ,కోతి కృష్ణారెడ్డి, ఎదుల పూరి కృష్ణ ,ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్ ,గోపగోని నరసింహ ,అంతటి వెంకటేశం, గోలి గణేష్ ,ఏనుగు రఘునాదరెడ్డి, కాటం సత్తి ,చిన్నకాపర్తి ఉప సర్పంచ్ ఆవుల రమేష్, వట్టిమర్తి ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ ఆవుల సుంద ర, కొసనం అశోక్ ,కాటన్ గణేష ,అమారోజు నవీన్ వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెద్దవూర :మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మంగళవారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి,మాజీ ఎంపీపీ అంతయ్య గజ్జల లింగారెడ్డి,బోయ నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నాటి మునిరెడ్డి, రామలింగయ్య, శ్రీకర్‌నాయక్, మండల యూత్ అధ్యక్షులు మెండే సైదులు, శివాజీ నాయక్,రమావత్ రవినాయక్, ఎంపీటీసీ శ్రీరాములు పొదిల శ్రీను, బాలవర్ధిరాజు, చీనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత
నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన దేశబోయిన నరసింహ అనారోగ్యం కారణం చేత మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ మృతుని ఇంటికి వెళ్లి అతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గోలి గణేష్, పిఏసిఎస్ డైరెక్టర్ రఘుమారెడ్డి, పద్మారెడ్డి, అంశాల సత్యనారాయణ, దేశబోయిన మల్లేష్, మాదగోని యాదయ్య, కస్తూరి మల్లారెడ్డి పాల్గొన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్లు పంపిణీ
నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల అందించే వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, చేనేత, గీత, పింఛన్లను తపాలా శాఖ ద్వారా నేటి నుండి మే 2వ తేదీ వరకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిని కాలిందిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్దారులు సూచించిన తేదీలోగా పింఛన్లను పొందాలని తెలిపారు.